



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 189 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం బుధవారం 20 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 189 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM WED 20 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur







## మత్స్య ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్‌లా వ్యవహరిస్తా

- మత్స్య ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్లా వ్యవహరిస్తానన్న సీఎం చంద్రబాబు
- వేట నిషేధ సమయంలో 1.30 లక్షల కుటుంబాలకు రూ. 262 కోట్ల ఆర్థిక సాయం
- మత్స్యకార మహిళల కోసం సీవీడ్ సాగు, 60% సబ్సిడీపై 200 మెకనైజ్డ్ బోట్లు
- మన జలాల్లో గస్తీ పెంచి ఇతర రాష్ట్రాల బోట్లను అడ్డుకుంటామని హామీ
- జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం, తీర గ్రామాలకు మెటల్ రోడ్ల ప్రకటన

- మిగతా 7లో



## ప్రైవేట్ ఆసుపత్రుల బకాయిల కోసం రూ. 919 కోట్లు విడుదల చేశాం

- నిధులను నేరుగా ఆసుపత్రుల ఖాతాల్లోకి జమ చేశామన్న సత్యకుమార్
- 785 ప్రైవేట్ ఆసుపత్రులకు నిధులు అందాయని విడుదల
- ఇప్పటి వరకు మొత్తం రూ. 5,556 కోట్లు విడుదల చేశామని వెల్లడి

ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సేవల బలోపేతం దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు అనుబంధ ప్రైవేట్ ఆసుపత్రుల బకాయిల కోసం ప్రభుత్వం రూ. 919.13 కోట్లను విడుదల చేసినట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ట్రై-పార్టీ బిల్ డిస్కౌంటింగ్ విధానంలో భాగంగా ఈ నిధులను నేరుగా ఆసుపత్రుల ఖాతాల్లోకి జమ చేసినట్లు ఆయన వివరించారు. ఏపీ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ వెబ్ పోర్టల్ ద్వారా

- మిగతా 7లో




## మోదీ తీరుపై నార్వే జర్నలిస్టు అసంతృప్తి...

### ఘాటుగా సమాధానం ఇచ్చిన విదేశాంగ శాఖ అధికారి



- ప్రధాని మోదీ నార్వే పర్యటనలో చెలరేగిన వివాదం
- ప్రశ్నలు పట్టించుకోకుండా వెళ్లారంటూ మోదీపై జర్నలిస్ట్ విమర్శ
- విదేశాంగ శాఖ బ్రీఫింగ్‌లో భారత ప్రజాస్వామ్యంపై జర్నలిస్ట్ ప్రశ్నలు
- 'కోర్టుకు వెళ్లండి' అంటూ ఘాటుగా బదులిచ్చిన భారత అధికారి
- సోషల్ మీడియాలో వైరల్ అయిన దౌత్యాధికారి సమాధానం

- మిగతా 7లో

## స్విచ్‌లు నొక్కడం తప్ప జగన్ చేసిందేమీ లేదు




- వైఎస్సార్ ఆశయాలకు జగన్ తూట్లు పొడిచారన్న షర్మిల
- బటన్లు నొక్కినంత మాత్రాన మళ్లీ సీఎంలు కాలేరని ఎద్దేవా
- వైఎస్సార్ ఆశయాలను నాశనం చేశారని మండిపాటు

- మిగతా 7లో

## భారత పర్యటనకు రష్యా అధ్యక్షుడు పుతిన్..

- సెప్టెంబర్‌లో రానున్న రష్యా అధ్యక్షుడు
- ధృవీకరించిన రష్యా అధ్యక్ష భవనం
- బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనున్న పుతిన్
- ఏడాది వ్యవధిలో రెండోసారి భారత్‌కు

- మిగతా 7లో



## ఎడిటర్ వ్యూ

# విజయ్ సర్కార్ కూలుతుందా... చరిత్ర ఏమి చెబుతోంది ?

తమిళనాడులో ఒక సినీ నటుడు అధికారం అందుకున్నారు. రెండు ప్రధానమైన ద్రవిడ పార్టీలను కాదని మరీ ప్రజలు దళపతి విజయ్ నాయకత్వంలోని టీవీకేకి పట్టం కట్టారు. ఆయన పార్టీని అతి పెద్ద పార్టీగా 108 సీట్లతో ముందు నిలబెట్టారు. తమకు కొత్త నేత కావాలని భావించి విజయ్ కి పగ్గాలు అందించారు. ఇక విజయ్ చూస్తే సినీ అనుభవం తప్ప రాజకీయ అనుభవం పెద్దగా లేదు. అంతే కాదు ఆయనకు రాజకీయ నేపథ్యం ఉన్న దగ్గర వారూ లేరు. ఆయన ఎమ్మెల్యే కూడా ఏనాడూ కాలేదు. ఎకాఎకీన ముఖ్యమంత్రి కుర్చీ ఎక్కేశారు. తమిళనాడు వంటి అత్యంత చైతన్యవంతమైన గడ్డ మీద విజయ్ ముఖ్యమంత్రిత్వం కత్తి మీద సాము అనే చెప్పాలి. రెండు ద్రవిడ పార్టీల అస్థిత్వం కూడా ఆయనకు మరో సవాల్ గా ఉంటుంది.

**ఎంజీఆర్ ప్రభుత్వం బర్తరఫ్ :**

తమిళనాడు చరిత్రలో అత్యంత ప్రజాదరణ కలిగిన ఎంజీఆర్ ప్రభుత్వం 1977లో అధికారంలోకి వచ్చింది. డీఎంకే నుంచి బయటకు వచ్చి ఎంజీఆర్ పార్టీ పెట్టి మరీ అఖండ విజయం సొంతం చేసుకున్నారు. కానీ మూడేళ్ళు తిరగకుండానే ఆయన ప్రభుత్వాన్ని ఆనాటి ఇందిరా గాంధీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం బర్తరఫ్ చేసింది. 1980 ఫిబ్రవరి 17న కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 356ను ఉపయోగించి రాష్ట్ర శాసనసభను రద్దు చేయడంతో తమిళనాడులోని ఎం.జి. రామచంద్రన్ ప్రభుత్వం కుప్ప కూలింది. 1980 లోక్‌సభ ఎన్నికలలో ప్రధానమంత్రి ఇందిరా గాంధీ కేంద్రంలో విజయం సాధించింది. అలాగే తమిళనాడులో డీఎంకేతో పొత్తు పెట్టుకుని 20 ఎంపీ సీట్లు గెలిచింది. డీఎంకేకి 16 దక్కాయి. ఒక ఇండిపెండెంట్ గెలిచారు ఆ లోక్ సభ ఎన్నికల్లో అన్నా డీఎంకేకి 2 సీట్లు మాత్రమే దక్కాయి. దాంతో ఏఐఏడీఎంకే ప్రజాభిమానం కోల్పోయిందని కాంగ్రెస్ ఎంజీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేసింది. అయితే ఆ తరువాత అదే ఏడాది జూన్‌లో జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలలో ఏఐఏడీఎంకే భారీ మెజారిటీతో ఎంజీఆర్ నాయకత్వంలో తిరిగి అన్నా డీఎంకే అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ నిర్ణయం తప్పు అని నిరూపించింది. అలా 1987లో ఎంజీఆర్ మరణించే వరకు అధికారంలోనే కొనసాగారు.

**కరుణానిధి సైతం :**

ఇక 1989లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో 150కి పైగా సీట్లు డీఎంకే సాధించింది. అలా కరుణానిధి మూడోసారి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన అప్పట్లో నేషనల్ కేంద్రంలోని కాంగ్రెసేతర పక్షాల కూటమిలో ఉన్నారు. అయితే 1991 జనవరి 30న కరుణానిధి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేశారు. కాంగ్రెస్ మద్దతుతో ఏర్పడిన ప్రధానమంత్రి చంద్రశేఖర్ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అలా కరుణానిధి రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించడానికి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 356ను ఉపయోగించింది. కరుణానిధి నేతృత్వంలోని ప్రభుత్వానికి లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం మధ్య సంబంధాలు ఉన్నాయన్న తీవ్ర ఆరోపణల నేపథ్యంలో ఆయన ప్రభుత్వాన్ని రద్దు చేశారు. ఆ తరువాత జయలలిత నాయకత్వంలోని అన్నా డీఎంకే 1991 జూన్ 24న ఏర్పడింది. అన్నా డీఎంకే-కాంగ్రెస్ కూటమికి జయలలిత నాయకత్వం వహించి భారీ విజయం సాధించారు. అన్నాఎంకే-కాంగ్రెస్ కూటమి 234 స్థానాలకు గానూ 225 స్థానాలను గెలుచుకుని చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. డీఎంకే కేవలం 2 స్థానాలకే పరిమితమైంది. అలా ఆమె తమిళనాడుకు తొలి ముఖ్యమంత్రి అయ్యారు. తో తమిళనాడు ముఖ్యమంత్రి అయ్యారు.

**ఎన్టీఆర్ విషయంలోనూ :**

ఇక ఉమ్మడి ఏపీలోనూ 1983లో 200 సీట్లు సాధించి టీడీపీ అధినేత ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. 1984లో ఆయన ప్రభుత్వాన్ని కాంగ్రెస్ బర్తరఫ్ చేసింది. కానీ నెల తిరగకుండానే రామారావుకు అధికారం అప్పగించి భారీ మూల్యం చెల్లించుకుంది 2013లో ఆప్ ఢిల్లీలో అధికారంలోకి వచ్చింది. ఆ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడితే 13 నెలలకే ఎన్నికలకు తిరిగి వెళ్ళిన కేజ్రీవాల్ మొత్తం 70 సీట్లు ఉన్న అసెంబ్లీలో 67 సాధించి బంపర్ విక్టరీ కొట్టి అయిదేళ్ళూ కొనసాగారు.

**విజయ్ ని దెబ్బ తీస్తే :**

ఇక తమిళనాడులో విజయ్ మీద జనాలకు ఎంతో అభిమానం ఉంది కాబట్టే అన్ని సీట్లు ఇచ్చారు. ఆయన పాలనను అయిదేళ్ళూ కొనసాగనీయాలి. అలా కాదూ అని ఆరు నెలలలో కుప్ప కూల్చే ప్రయత్నాలు ఎవరు చేసినా భారీ మూల్యం చెల్లించుకుంటారు అన్నది చరిత్ర చెబుతున్న సత్యం. 2031లో టీవీకే పాలన మీద ప్రజలే తీర్పు చెబుతారు. అంత వరకూ ఆగకపోతే మాత్రం ఎంజీఆర్ ఎన్టీఆర్ కరుణానిధిల మాదిరిగా విజయ్ కి కూడా మరింత శక్తిని ఇచ్చి ఆయనను ప్రత్యర్థులే బలోపేతం చేస్తారు అన్నది ఫ్లాష్ బ్యాక్ చెబుతోంది.

# "బాదంపప్పు" బాగోతం..?

**తాడేపల్లిగూడెం పట్టణంలో ఒక పేరు ఇప్పుడు భయానికి ప్రతీకగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేసుల పేరుతో బెదిరింపులు, సెటిల్మెంట్లు, మామూళ్ల వసూళ్లు, ఫోన్ ట్రాప్ వ్యవహారాలు, గంజాయి కేసుల దందా, రేషన్ బియ్యం అక్రమ సెటిల్మెంట్లు, రాజకీయ అండ కోసం రహస్య భేటీలు అంటూ "బాదంపప్పు"పై వస్తున్న ఆరోపణలు స్థానికంగా సంచలనం రేపుతున్నాయి. బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తుండటంతో ఇప్పుడు ఈ వ్యవహారం తాడేపల్లిగూడెంలో క్రైమ్ థ్రిల్లర్‌ను తలపిస్తోంది.**

**ఎడిటర్, పెన్ పవర్।**

**భీమవరం/తాడేపల్లిగూడెం, మే 19:**




రాత్రి ఒంటి గంట...
తాడేపల్లిగూడెం పట్టణం నిద్రలో ఉంది...
రోడ్లపై అప్పుడప్పుడు కనిపించే వాహనాల లైట్లు తప్ప ఇంకేమీ కదలడం లేదు...
పోలీస్ జీప్ సైరన్ కూడా వినిపించని సమయం...
కానీ...
కొన్ని ఫోన్లు మాత్రం ఆగడం లేదు...
"సార్ మాట్లాడాలి..."
"కేసు పెద్దది అవుతుంది..."
"సెటిల్ చేసుకోండి..."
ఇలాంటి మాటలు విన్న చాలామంది ఇప్పుడు పెన్ పవర్‌ను ఆశ్రయిస్తూ ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు.
వారి వాదన ఒక్కటే---
"బాదంపప్పు" పేరు వినగానే భయం మొదలయ్యేది..."
కేసుల పేరుతో కోట్ల ఆట..?
ఒక ప్రభుత్వ ఉద్యోగి...
సాధారణ జీవితం...
కుటుంబం...
ఉద్యోగం...
ఒక రోజు అకస్మాత్తుగా వచ్చిన ఫోన్ కాల్‌తో అంతా మారిపోయిందట.
"మీపై కేసు నమోదవుతుంది..."

**అంతే...**

ఆ తర్వాత మధ్యవర్తుల ఎంట్రీ మొదలయ్యేదట.
రహస్య సమావేశాలు...

**సెటిల్మెంట్ చర్చలు...**

చివరికి లక్షల్లో డబ్బులు చేతులు మారాయన్న ఆరోపణలు ఇప్పుడు బయటకు వస్తున్నాయి.
బాధితులు చెబుతున్న ప్రకారం...
కేసు భయం చూపించి డబ్బులు వసూలు చేయడం ఒక వ్యవస్థగా మారిపోయిందట.

**గంజాయి కేసులు – ఆదాయ మార్గమా..?**

స్థానికంగా గంజాయి విక్రయాలపై చర్యలు తీసుకోవాల్సిన వ్యవస్థే...
అదే వ్యవహారాన్ని ఆదాయ వనరుగా మార్చుకుందంటూ తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.
కొంతమందిని వదిలేయడం...
మరికొందరిని టార్గెట్ చేయడం...
"పట్టుకుంటాం..."
"లోపల వేస్తాం..."
అంటూ భారీగా డబ్బులు గుంజుకున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.
చట్టం పేరు చెప్పి...
భయాన్ని ఆయుధంగా మార్చుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**మెడికల్ మాఫియా -- నెలవారీ మామూళ్ల వ్యవస్థ..?**

మెడికల్ వ్యాపారులు కూడా ఈ వలలో చిక్కుకున్నారన్న సమాచారం బయటకు వస్తోంది.
డబ్బులు ఇవ్వని వారిపై-
కేసులు
తనిఖీలు
లైసెన్స్ సమస్యలు
అంటూ ఒత్తిడి తెచ్చారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
కొంతమంది వ్యాపారులు నెలనెలా "మామూల్" ఇవ్వాల్సి వచ్చిందని బాధితులు చెబుతున్నారు.

**ఫోన్ ట్రాప్ -- భయంతో సెటిల్మెంట్లా..?**

ఈ కథలో అత్యంత భయానక కోణం ఇదేనని స్థానికులు చెబుతున్నారు.

**ఒక వ్యక్తిని టార్గెట్ చేస్తే...**

అతని ఫోన్ డేటా...
కాల్ వివరాలు...
కాంటాక్ట్స్...
అన్నీ సేకరించి...
"నీ పేరు కూడా కేసులో వస్తుంది..."
అంటూ భయపెట్టేవారట.

**కేసుల కంటే...**

ఆ భయమే చాలామందిని సెటిల్మెంట్ టేబుల్ దగ్గరకు తీసుకెళ్లిందని స్థానికులు చెబుతున్నారు.

**రేషన్ బియ్యం – డబ్బు ఇస్తే కేసు లేదా..?**

రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసుల్లో కూడా డబ్బుల దందా నడిచిందంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.
పట్టుబడిన వాళ్లు...
సీజ్ చేసిన వాహనాలు...
కొన్ని గంటల్లోనే మాయమైపోయేవని స్థానికులు చర్చించుకుంటున్నారు.
"డబ్బు ఇస్తే కేసు లేదు..."
అనే మాటలు వినిపించేవని వాదనలు ఉన్నాయి.

**నైట్ డ్యూటీ – వసూళ్ల డ్యూటీయా..?**

రాత్రి సమయంలో రోడ్లపై కనిపించిన వారిని బెదిరించి డబ్బులు తీసుకునేవారని కొందరు ఆరోపిస్తున్నారు.
"ఎక్కడికి...?"
"ఎవరవు...?"
అంటూ మొదలైన ప్రశ్నలు...
చివరికి "సర్దుకుపో" అనే మాటతో ముగిసేవట.
నైట్ డ్యూటీ అంటే భద్రత కాదు...
వసూళ్ల రౌండ్ అన్న భయం ప్రజల్లో పెరిగిందని స్థానికులు చెబుతున్నారు.

**రిటైర్డ్ సబ్ రిజిస్ట్రార్ – భారీ డీల్ మిస్టరీ**

రిటైర్మెంట్ తీసుకున్న ఓ సబ్ రిజిస్ట్రార్‌ను కూడా కేసుల పేరుతో భయపెట్టి...
మధ్యలో బ్రోకర్ పెట్టుకుని భారీ మొత్తంలో డబ్బులు గుంజారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
ఈ వ్యవహారంలో డబ్బు చేతులు మారినట్టు బాధితులు చెబుతున్నారు.
రియల్ ఎస్టేట్ నుంచి రియల్ బిల్డర్ల వరకు...
చిన్న వ్యాపారుల నుంచి...
పెద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారుల వరకు...
ఎవరూ మినహాయింపు కాదన్న వాదనలు వినిపిస్తున్నాయి.
స్థానిక రియల్ బిల్డర్లను కూడా టార్గెట్ చేసి భారీ మొత్తాలు వసూలు చేశారనే ఆరోపణలు ఇప్పుడు బయటకు వస్తున్నాయి.
ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి...
ఒక "నేర సామ్రాజ్యం" నిర్మించుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**రాజకీయ అండ కోసం బాదంపప్పు పరుగు..?**

తనపై పెరుగుతున్న ఆరోపణలు...
ఏసీబీ ట్రాప్‌లు...
షోకాజ్ నోటీసులు...
సస్పెన్షన్ భయం...
ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర స్థాయిలో ఓ బడా రాజకీయ నాయకుడిని రహస్యంగా కలిసినట్టు విశ్వసనీయ సమాచారం వినిపిస్తోంది.
ఆ భేటీ వెనుక అసలు ఉద్దేశం ఏమిటి..?
రాజకీయ రక్షణ కోసమేనా..?
లేక విచారణలు ఆగిపోవడానికా..?
అన్న ప్రశ్నలు ఇప్పుడు తాడేపల్లిగూడెంలో హాట్ టాపిక్‌గా మారాయి.

**క్లైమాక్స్**

ప్రస్తుతం బాధితుల సంఖ్య పెరుగుతోందని పెన్ పవర్‌కు సమాచారం అందుతోంది.
ఇప్పటివరకు భయంతో మౌనంగా ఉన్నవాళ్లు...
ఇప్పుడు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు.
ప్రజల్లో ఒక్కటే ప్రశ్న---
ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు స్పందిస్తారా..?
మధ్యవర్తుల పాత్రపై విచారణ జరుగుతుందా..?
ఆర్థిక లావాదేవీలు బయటపడతాయా..?
లేక...

**ఇవన్నీ కూడా మరో "సెటిల్మెంట్"తో ముగిసిపోతాయా..?**


**పెన్ పవర్ పిలుపు**

**మీరు కూడా బాధితులేనా..?**
**మీ వద్ద ఆధారాలున్నాయా..?**
**భయపడకండి...**
**మీ పేర్లు గోప్యంగా ఉంచబడతాయి.**
**"ఒక గడ్డిపరక బలహీనమే కావచ్చు...**
**కానీ వంద గడ్డిపరకలు కలిస్తే ఉరితాడు కూడా తయారవుతుంది..."**
**సంప్రదించండి : 9059465965**

**ఎపిసోడ్ -- 7లో...**
**యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ క్లైమ్ కోసం సర్టిఫైడ్ కాపీ ఇవ్వడానికి అక్షరాల ఐదు లక్షల డిమాండ్..?**
**చికెన్ వ్యర్థాల వ్యాన్ల నుంచి నెల నెలా మామూళ్లు ఇవ్వలేదని కేసుల బెదిరింపులా..?**
**పెన్ పవర్ దర్యాప్తు కొనసాగుతుంది...**

# కంబాలా..? పసుమర్తినా..? అసలు పేరు ఏది..?

**పెన్ పవర్ ఇన్వెస్టిగేషన్ నెట్వర్క్ తూర్పుగోదావరి జిల్లా నుంచి మే 19:** ఒక వ్యక్తి ప్రజా జీవితంలోకి రావచ్చు... సేవా కార్యక్రమాలు చేయచ్చు... ఆధ్యాత్మిక వేదికలపై ప్రసంగాలు ఇవ్వచ్చు... రాజకీయ నాయకులతో వేదికలు పంచుకోవచ్చు... కానీ అదే వ్యక్తి అసలు గుర్తింపుపై ప్రజల్లో అనుమానాలు మొదలైతే..?
అక్కడి నుంచే మొదలవుతుంది అసలు కథ.
ఉభయ గోదావరి జిల్లాల్లో ప్రస్తుతం ఇదే హాట్ టాపిక్‌గా మారింది.
"కంబాల శ్రీనివాసరావు"గా విస్తృత ప్రచారం పొందిన వ్యక్తి... కొన్ని అధికారిక పత్రాల్లో మాత్రం "పసుమర్తి శ్రీనివాసరావు"గా ఉన్నారనే ప్రచారం ఇప్పుడు కొత్త అనుమానాలకు దారి తీస్తోంది.
ప్రజల్లో వినిపిస్తున్న ప్రశ్న ఒక్కటే –
రెండు ఇంటిపేర్లు ఎందుకు..? అసలు నిజం ఏంటి..?
ప్రజా వేదికలపై ఒక పేరు... అధికారిక వ్యవహారాల్లో మరో పేరు..?
స్థానికంగా నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సేవా శిబిరాలు, సామాజిక సమావేశాలు, రాజకీయ వేదికల్లో "కంబాల శ్రీనివాసరావు" పేరే ఎక్కువగా వినిపిస్తోందని ప్రజలు చెబుతున్నారు.
అయితే కొన్ని అధికారిక వ్యవహారాలు, ఆర్థిక లావాదేవీలు, బ్యాంకింగ్ డాక్యుమెంట్లలో మాత్రం "పసుమర్తి శ్రీనివాసరావు" అనే పేరు వినిపిస్తోందన్న ప్రచారం కొత్త చర్చకు కారణమైంది.
ఒకే వ్యక్తి రెండు వేర్వేరు ఇంటిపేర్లతో కొనసాగడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటి..?
అది కుటుంబ సంప్రదాయమా..?
లేక మరేదైనా వ్యూహమా..?
అనే అనుమానాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లోనూ




చర్చనీయాంశమవుతున్నాయి.
అసలు పేరు ఏది..? ప్రజల్లో పెరుగుతున్న సందేహాలు
ప్రస్తుతం ప్రజల్లో వినిపిస్తున్న కీలక ప్రశ్నలు ఇవే:
అసలు ఇంటిపేరు కంబాలా..?
లేక పసుమర్తినా..?
ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతాలు ఏ పేరుతో ఉన్నాయి..?
ఆస్తుల రికార్డులు ఏ పేరుతో నమోదయ్యాయి..?
భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేస్తే ఏ పేరుతో అఫిడవిట్ దాఖలు చేస్తారు..?
రెండు పేర్ల వినియోగం వెనుక అసలు ఉద్దేశం ఏమిటి..?
ఈ ప్రశ్నలకు ఇప్పటివరకు స్పష్టమైన సమాధానం రాకపోవడంతో ప్రజల్లో మరింత ఉత్కంఠ పెరుగుతోంది.
గుర్తింపు విషయంలో గందరగోళమా..? లేక వ్యూహాత్మక ముసుగా..?
స్థానికులు చెబుతున్నదేమిటంటే...
గ్రామాల్లో, పట్టణాల్లో జరిగే కార్యక్రమాల్లో "కంబాల" పేరు ప్రధానంగా వినిపిస్తుండగా... అధికారిక వ్యవహారాల్లో వేరే పేరు వినిపించడం ప్రజల్లో అనుమానాలకు దారి తీస్తోందని అంటున్నారు.
కొంతమంది రాజకీయ విశ్లేషకులు మాత్రం ఇది కుటుంబ ఇంటిపేరు మార్పు మాత్రమే కావచ్చని అభిప్రాయపడుతున్నారు.
అయితే మరికొందరు మాత్రం ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తి విషయంలో పూర్తి పారదర్శకత అవసరమని చెబుతున్నారు.
ఆర్థిక లావాదేవీలపై కూడా ప్రశ్నలు
పేరు మార్పు అంశం ఇప్పుడు కేవలం వ్యక్తిగత గుర్తింపు చర్చకే పరిమితం కాలేదు.
ఆర్థిక లావాదేవీలు, ఆస్తుల వివరాలు, బ్యాంకింగ్ వ్యవహారాలపై కూడా ప్రశ్నలు లేవనెత్తబడుతున్నాయి.
ఒక పేరుతో ప్రజల్లో ప్రచారం...
మరో పేరుతో అధికారిక వ్యవహారాలు...
ఇది భవిష్యత్తులో చట్టపరమైన వివాదాలకు దారి తీసే అవకాశముందని కొందరు న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.
న్యాయ నిపుణులు ఏమంటున్నారు..?
ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తులు తమ వ్యక్తిగత, ఆర్థిక, అధికారిక వివరాల్లో పారదర్శకత పాటించాల్సిన బాధ్యత ఉందని న్యాయ నిపుణులు చెబుతున్నారు.
ప్రజల నుంచి విరాళాలు స్వీకరించే వ్యక్తి అయితే మరింత స్పష్టత అవసరమని వారు సూచిస్తున్నారు.
ఒక పేరుతో ప్రజా ప్రచారం నిర్వహిస్తూ... మరో పేరుతో అధికారిక లావాదేవీలు జరిపితే భవిష్యత్తులో అనేక చట్టపరమైన ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.
స్పష్టత ఇవ్వాల్సింది ఎవరు..?
ఈ వివాదానికి పూర్తి తెరపడాలంటే సంబంధిత వ్యక్తే ప్రజల ముందుకు వచ్చి వివరణ ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.
"రెండు పేర్లు ఎందుకు వాడుతున్నారు..?"
"అసలు ఇంటిపేరు ఏది..?"
"అధికారిక రికార్డుల్లో ఉన్న పేరు ఏమిటి..?"
అన్న ప్రశ్నలకు ప్రజలు సమాధానం కోరుతున్నారు.

**ఇది కేవలం ప్రారంభమేనా..?**

పేరు మార్పు చర్చ ఇప్పుడు రాజకీయ, సామాజిక, ఆర్థిక కోణాల్లో కొత్త అనుమానాలకు దారి తీస్తోంది.
ఈ వ్యవహారంలో ఇంకా బయటకు రాని అనేక కోణాలు ఉన్నాయన్న చర్చ స్థానికంగా జోరుగా సాగుతోంది.

**పెన్ పవర్ పరిశోధన కొనసాగుతుంది...**

ఈ వ్యవహారానికి సంబంధించిన మరిన్ని కీలక అంశాలు...
ఆర్థిక లావాదేవీలు...
సంబంధాల వలయం...
అధికారిక పత్రాల్లో బయటపడుతున్న కొత్త వివరాలు...

**ఎపిసోడ్ -3లో మరిన్ని సంచలన విషయాలతో ముందుకు రానుంది పెన్ పవర్..!**

# శిధిల రహదారితో ఇక్కట్లు

**ఏలూరు మే 19 పెన్‌పవర్ :** పలు గ్రామాలను అనుసంధానం చేసే రోడ్లు అధ్వానంగా మారాయి. మరమ్మతులు చేస్తామని అధికారులు చెబుతున్నా క్షేత్ర స్ధాయిలో ఎక్కడా కనిపించడం లేదు. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే రహదారులు దెబ్బతినడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చింతలపూడి నియోజక వర్గం లింగపాలెం మండలం ధర్మాజీగూడెం నుండి లింగపాలెం వరకు ఆర్ అండ్ బి ప్రధాన రహదారి నరకప్రాయంగా మారింది. ధర్మాజీగూడెం సమీపంలో పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. లింగపాలెం గ్రామ సమీపంలోనూ ఇదే పరిస్ధితి. లింగపాలెం నుండి కలరాయన గూడెం వెళ్లే రోడ్డు శిధిలమైంది. పలు చోట్ల గుంతలు పడి ఆమార్గంలో ప్రయాణించే వాహనచోదకులు బెంబేలెత్తుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



పెన్ పవర్

పోలవరం - ఏలూరు

తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# కోరుకొండలో ఎమ్మెల్యే బత్తుల ప్రజల సమస్యలు పరిష్కారం ..

**మూడు మండలాల నుండి వచ్చిన ప్రజల అర్జీలు ఎమ్మెల్యే బత్తుల స్వీకరణ ..**

**కోరుకొండ, పెన్ పవర్, మే 19:** కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేశారు. మంగళవారం ఉదయం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద పలు గ్రామాల నుండి ప్రజలు అర్జీలు రూపంలో ఎమ్మెల్యేకి పెనవించుకున్నారు. తక్షణమే ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడపా శ్రీనివాస్, అడ్డాల శ్రీను, ముక్క రాంబాబు, వేగిశెట్టి రాజు, నీతిపం దొరబాబు, జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జన్ భాగీదారి కార్యక్రమంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ





**గంగవరం పంచాయతీ కార్యాలయంలో విస్తృత అవగాహన**

**ఆరోగ్య శిబిరం నిర్వహణ**

**గంగవరం, పెన్ పవర్, మే 19 :**ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలను గ్రామస్ధాయిలో సమర్ధవంతంగా అందించాలనే లక్ష్యంతో గంగవరం పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జన్ భాగీదారి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జి అధికారిగా వ్యవహరించిన తాసిల్దార్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజల నుండి వివిధ ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతిపత్రాలు స్వీకరించారు. ముఖ్యంగా ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు, పెన్షన్లు తదితర అంశాలపై ప్రజల సమస్యలను అధికారులు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తాసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఎంపీడీవో లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామీణ స్థాయిలో ప్రజలకు చేరవేయడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ సేవలు అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామస్థాయిలోనే సేవలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అదేవిధంగా కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శిబిరాలను కూడా నిర్వహించారు. గంగవరం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ శ్వేత ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు. పలు సాధారణ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ వైద్య సిబ్బంది సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణరావు, పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ శ్వేత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం జిల్లా తొలి మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహణ





**108 మంది మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డులకు ఆమోదం**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మే 19 :**పోలవరం జిల్లా తొలి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ (డీఎంఏసీ) సమావేశం మంగళవారం స్థానిక ఐటిడిఏ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసీ) మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కె. దినేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ నిబంధనలు--2025 ప్రకారం అందిన దరఖాస్తులను పరిశీలించి నిర్ణయాలు తీసుకునేందుకు ఈ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం ప్రారంభంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, డీఎంఏసీ సభ్య కార్యదర్శి ఎం. లక్ష్మణాచార్యులు కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్‌కు పరిచయం చేసి, మీడియా అక్రిడిటేషన్ నిబంధనల ముఖ్యాంశాలను వివరించారు. కమిటీ సభ్యులకు నిబంధనల ప్రతులు, ప్రతిపాదిత సభ్యుల జాబితాను అందజేశారు. ఈ సమావేశంలో పరిశీలించిన దరఖాస్తులలో 108 మంది ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ గుర్తింపు కార్డుల మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ, కమిటీ సభ్యులు పాత్రికేయుల తరపున బాధ్యతాయుతంగా, నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు. పోలవరం జిల్లా అభివృద్ధికి మీడియా ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని కోరారు. సమాజంలో నాలుగో స్థంభంగా మీడియా పాత్ర ఎంతో కీలకమైందని, వృత్తి నైతిక విలువలను పాటిస్తూ ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా పాత్ర విశేషమని పేర్కొన్నారు. అదే సమయంలో ప్రజా సమస్యలను ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకురావడం కూడా మీడియా బాధ్యత అని తెలిపారు. ఈ సమావేశంలో డీఎంఏసీ కన్వీనర్, పోలవరం డీఐపీఆర్వో ఎం. లక్ష్మణాచార్యులు, డీఎస్పీ పి. అష్రఫ్ అలీ ఎక్స్ అఫిషియో సభ్యునిగా పాల్గొన్నారు. మీడియా ప్రతినిధుల సభ్యులుగా ఎం. చంద్రశేఖర్, పి. రామారావు, వై. రాంబాబు, పి. ప్రేమ్‌నాథ్, ఎం.ఎస్. శివప్రసాద్, ఎం.ఆర్.కె. రెడ్డి, పి. పద్మరాజు, జి. ప్రభాకర్, అడపా వీరబాబు తదితరులు హాజరయ్యారు. అధికార సభ్యులుగా డి. వెంకటేష్, డీఎం అండ్ హెచ్ఓ పి. సరిత, ఏపీఎస్ ఆర్టీసీ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ వై.ఎస్.ఎన్. మూర్తి, డీఎం గోకవరం సీహెచ్ మార్గరెట్, పీఆర్వో పి. శివకుమార్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వి. శేఖర్, అసిస్టెంట్ ఇంజనీర్ (హౌసింగ్) ఎ. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ల ఆమోదంపై కలెక్టర్‌కు ఏపీయూడబ్ల్యూజే కృతజ్ఞతలు

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మే 19:** అక్రిడేషన్ల మంజూరు పైదపోలవరం (రంపచోడవరం) జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్‌కు ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు, సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో జిల్లాకు చెందిన 105 మంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులతో పాటు ముగ్గురు సమాచార శాఖ ఉద్యోగులకు అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ ఆమోదించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ అక్రిడిటేషన్ సమస్యలను తక్కువ సమయంలో పరిష్కరించి, తొలి విడత అక్రిడిటేషన్ల ప్రక్రియను వేగంగా పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్‌తో పాటు డీపీఆర్వో మరియు సిబ్బందికి ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కలెక్టర్‌కు భద్రాచలం శ్రీ సీతారాములవారి ఫోటో, సాలువా, ప్రసాదం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు, కార్యదర్శులు మరియు ఏపీయూడబ్ల్యూజే సభ్యులు పాల్గొన్నారు.








# తప్పుడు జనాభా రాతలతో బీసీలను అణగదొక్కే కుట్ర

**– పార్టీ కార్యాలయంలో మీడియాతో మాజీ ఎంపీ మార్గాని భరత్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 19**

చంద్రబాబు బీసీలను అణగదొక్కే కుట్రలు చేస్తున్నారని, తూర్పు గోదావరి జిల్లాలో బీసీల జనాభాపై ఒక పేపర్ లో వచ్చిన తప్పుడు రాతలే నిదర్శనమని మాజీ ఎంపీ మార్గాని భరత్ మండిపడ్డారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైయస్ జగన్ బీసీలకు కేటాయిస్తుంటే ఓర్వలేక బీసీ జనాభా లెక్కలతో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. మూడో బిడ్డకి రూ.30వేలు, నాలుగో బిడ్డకు రూ.40వేలు ఇస్తామని మాట తప్పరని గ్యారెంటీ ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించకపోతే పిల్లలున్న కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదముందని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ తగ్గించాలని భరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

1994లోనే మురళీధర్ కమిషన్ రిపోర్టు ప్రకారం రాష్ట్రంలో బీసీల జనాభా 52 శాతం ఉన్నారని ఇప్పుడు ఆ పత్రిక రాసిన లెక్కల ప్రకారం 50 శాతమేనని తేల్చిందన్నారు. వాస్తవంగా లెక్కలకడితే బీసీల జనాభా 60 శాతానికి పైగానే ఉంటుందన్నారు. పత్రికలో తూర్పు గోదావరి జిల్లాలో బీసీల జనాభా 29 శాతమేనని రాశారన్నారు. ఆడబిడ్డ నిధి పేరిట ఒక్కో మహిళకు నెలకు రూ. 1500 ఇస్తానని చెప్పి చంద్రబాబు వంచించారన్నారు.

అవినీతి మయంగా పుష్కరాల పనులు ...

శిలాఫలకాలు పగలగొట్టడంలో ఉన్న శ్రద్ధ రోడ్లు వేయడంలో లేదని, స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద వైయస్ జగన్ రాజమండ్రికి రూ. 125 కోట్లు కేటాయించారన్నారు. అందులో రివర్ ఫ్రంట్ కోసం రూ. 22 కోట్లు కేటాయించి వైయస్సార్సీపీ హయాంలో శంకుస్థాపనలు చేస్తే మూడు భాగాలుగా విభజించి పనులు చేస్తున్నారన్నారు. గతంలో పుష్కరాల్లో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే కాంపౌండ్ వాల్ నిర్మించాలన్నారు . తూతూమంత్రంగా పనులు చేసి నిధులు కాజేసే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ముందుకు కదలని పారిశుధ్య కార్మికుల జీతాల బిల్లుల డేటా

**-రెండు నెలలుగా జీతాలు లేక కార్మికుల ఆవేదన**



**ఏలూరు మే 19 పెన్‌పవర్ :** రాష్ట్ర వ్యాప్తంగా స్వర్ణపంచాయితీ వ్యవస్ధను కూటమి ప్రతిష్టాత్మకంగా తీసుకుంచ్చింది.దీనిలో భాగంగా పారిశుధ్య కార్మికుల బిల్లుల చెల్లింపులో కొన్నిమార్పులు తీసుకువచ్చింది.ముందు సిబ్బంది డేటాను జిల్లా పంచాయితీ అధికారి లాగిన్‌లో అప్‌లోడ్ చేయాలని నిభంధన పెట్టింది.ఈ మేరకు పంచాదయితీ రాజ్ కమీషనర్ కార్యాలయం నుండి జిల్లా పంచాయితీ అధికారులకు తాఖీదులందాయి.2026 మార్చి నెల నుండి అప్పటి వరకు చెల్లిస్తున్న విధానాన్ని నిలిపివేశారు.దీంతో గ్రామ పంచాయితీల కార్యదర్శులు పారిశుధ్యకార్మికుల డేటాను డిపివో లాగిన్‌కు అప్‌లోడ్ చేశారు.మార్చి నెలాఖరు నుండి జీతాలు నిలిపి వేశారు.జీతాల బిల్లులు చెల్లించాలంటే స్వర్ణపంచాయితీ సి.ఎఫ్.ఎం.ఎస్ మాస్టర్ డేటా అప్‌లోడ్ చేసినా మాస్టర్ డేటా డిపిఓ కార్యాలయం నుండి ముందుకు కదలడం లేదని డిపివో వర్గాల సమాచారం.కొత్త విధానం అమలయ్యే వరకు పాత విధానాన్ని కొనసాగించి జీతాలు చెల్లించాలని పారిశుధ్య కార్మికుల నుండి వాదనలు వినిపిస్తున్నాయి.జీతాలు లేక ఆకలితో ఇబ్బందులు పడుతున్నామని,మార్చి నెల నుండి నిలిపి వేసిన జీతాలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కొత్తూరు లో పారిశుధ్యం డ్రైనేజీ వ్యవస్ధ అస్తవ్యస్తం



**ఏలూరు మే 19 పెన్‌పవర్ :** దెందులూరు నియోజక వర్గం పెదపాడు మండలం కొత్తూరు గ్రామంలో పారిశుధ్య సమస్యలతో ఇక్కట్లుకు గురవుతున్నారు.గ్రామంలోబి.సి.కాలనీ, పలు వీధులలో డ్రైనేజీలలో మురుగు కదలడం లేదు.గ్రామ సచివాలయం రోడ్ లోని డ్రైనేజీలలో మొక్కలు పెరిగి మురుగు పారడానికి అడ్డంగా పెరిగాయి.పర్యవేక్షణాధికారులు ఇటు వైపుగా కన్నెత్తి చూడక పోవడంతో గ్రామంలో పారిశుధ్యం క్షీణిస్తోంది.రోడ్లపైన,వీధులలోను చెత్త చెదారాలు దర్శనమిస్తున్నాయి. ప్రత్యేక అధికారులు వచ్చినా పరిస్ధితిలో మార్పు లేదని గ్రామస్థులు వ్యాఖ్యానిస్తున్నారు.సంభందిత అధికారులు పరిశీలించి గ్రామంలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా,దోమల వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పెదపాడు శాఖ గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం



**ఏలూరు మే 19 పెన్ పవర్ :** పెదపాడు శాఖా గ్రంధాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాని శిబిరంలో భాగంగా మంగళవారం విద్యార్థిని, విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ గుంటూరు శ్రీనివాసరావు సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు.వల్లభాయ్ పటేల్ 1875 న గుజరాత్ లోని నాడియర్ లో జన్మించారని, ప్రముఖ స్వాతంత్ర యోధుడుగా, స్వాతంత్రం అనంతరం సంస్థానాలు భారతదేశంలో
విలీనం కావడానికి గట్టి కృషి చేసి సఫలుడై ప్రముఖుడిగా పేరు పొందారన్నారు.రాజ్యాంగ రచనలో అతి ముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మన్ గా వ్యవహరించారని, స్వాతంత్రం అనంతరం జవహర్లాల్ నెహ్రూ గారి నేతృత్వంలో కేంద్ర మంత్రిమండలిలో హోం శాఖ మంత్రి గాను, భారత ఉప ప్రధానమంత్రి గాను బాధ్యతలను నిర్వహించాడు అని తెలియజేశారు. అనంతరం ఎన్.వి. ఆర్ సత్యనారాయణ మూర్తి రచించిన పాముల పూజారి అనే పుస్తకం నుండి “అత్తకు తగ్గ కోడలు- తెలివైన మిత్రుడు” అనే కథలను విద్యార్థులచే చదివించడం,కథలు చెప్పించడం,పుస్తక సమీక్ష చేయించడం జరిగినది.తరువాత బాల,బాలికలతో ఇండోర్ గేమ్స్ క్యారమ్స్-చెస్ ఆటలు నేర్పించి ఆడించడం జరిగినది. ఈ కార్యక్రమములో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు,15 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గ్రంథాలయాధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.పాల్గొనిన విద్యార్థిని, విద్యార్థులకు స్నాక్స్ పంచినీ చేశారు.

## ఇంజనీరింగ్ పనుల నాణ్యతను పరిశీలించిన కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 20:**అభివృద్ధి పనులకు సంబంధించి నాణ్యతా ప్రమాణాలలో రాజీ పడకూడదని కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు. మంగళవారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. తారకరామ నగర్లో రూ. 15 లక్షలు., రూ. 28 లక్షలతో నిర్మించిన నూతన రహదారులు., వీఎల్ పురంలో రూ. 7.58 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన డ్రెయిన్ నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అభివృద్ధి పనుల నాణ్యతను క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఖచ్చితంగా చెక్ చేయాలని సూచించారు. పర్యవేక్షణ చేసే ఇంజనీర్లు కూడా పూర్తి జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. అనంతరం అంబేద్కర్ నగర్ లో రూ. 7.50 లక్షలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ మరమ్మతు పనులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రూ. 9.90 లక్షల వ్యయంతో 13 వ వార్డు వెలుగు పార్క్ లో కాంపౌండ్ వాల్, పెయింటింగ్, జిమ్, చిన్నారుల ఆట పరికరాల ఏర్పాటుకు అంచనాలు సిద్ధం చేసినట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలపగా, త్వరగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలన్నారు. ఈ పర్యటనలో ఎస్ఈ రీటా, ఎంహెచ్ఓ వినూత్న, డీఈ లోవరాజు, ఏఈ దుర్గాప్రసాద్, ఇతర ఇంజనీరింగ్, క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది ఉన్నారు.

# సోషల్ మీడియా దుష్పరిణామాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి: ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్



**పెన్ పవర్, ఉంగుటూరు, మే 19:**చేబ్రోలు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐజీ రికార్డులు పరిశీలించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు
చేబ్రోలు (ఉంగుటూరు మండలం):
సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై పడకుండా, దానివల్ల కలిగే దుష్పరిణామాలపై తల్లిదండ్రులకు మహిళా సంరక్షణ కార్యదర్శులు (ఎంఎస్‌కేలు) నిరంతరం అవగాహన కల్పించాలని ఏలూరు రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీ) జీవీజీ అశోక్‌కుమార్ ఆదేశించారు.
మంగళవారం ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చేబ్రోలు పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్, నిడమర్రు సీఐ రజనీకుమార్‌లతో కలిసి స్టేషన్‌లోని కేసులు, రికార్డులను ఐజీ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలపై ఆరా తీసి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.
గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన పెంచాలి
అనంతరం సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐజీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. మహిళా సంరక్షణ కార్యదర్శులు (ఎంఎస్‌కేలు) వివిధ సర్వేల పేరుతో నిత్యం ప్రజలను కలుస్తుంటారని, ఆ సమయంలో సోషల్ మీడియా వల్ల కలిగే నష్టాలపై ముఖ్యంగా తల్లులకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు.
అదేవిధంగా చిన్నారులకు ‘గుడ్ టచ్, బ్యాడ్ టచ్’ వంటి అంశాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంఎస్‌కేలపై ఉందని స్పష్టం చేశారు.
ప్రతిభావంతులైన విద్యార్థులకు అభినందనలు
ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది పిల్లలు చదువులో రాణించడం పట్ల ఐజీ హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్ పరీక్షల్లో 944 మార్కులు సాధించిన ఐ. పవన్‌వీర్, పదో తరగతి పరీక్షల్లో 569 మార్కులు సాధించిన ఎన్వీవీ సాయిలను ఐజీ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు.
అనంతరం మహిళా సంరక్షణ కార్యదర్శులకు ఐజీ చేతుల మీదుగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు ఎస్సై మామిడాల సూర్యభగవాన్, సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది, మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.



**పెన్ పవర్, ఉంగుటూరు, మే 19 :**ఉంగుటూరు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తిగి నాగరాజు మంగళవారం సందర్శించారు. శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థులు నేర్చుకుంటున్న అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయ వినియోగానికి వయస్సుతో సంబంధం లేదని, ఉచితంగా అందరూ వచ్చి చదువుకోవచ్చని తెలిపారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలు, నవలలు, సాహిత్యం, బాల సాహిత్యం, ఆధ్యాత్మిక గ్రంథాలు తదితర పుస్తకాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.
అనంతరం గ్రామ పెద్దలు, అభివృద్ధి కమిటీ సభ్యులను గ్రంథాలయానికి అవసరమైన సౌకర్యాల గురించి చైర్మన్ అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ టి.రజిని, శివాలయ కమిటీ చైర్మన్ ఎన్.హనుమంతరావు, పి.జగదీష్, బండారు మధు, ఎన్.శ్రీదేవి, సోమశేఖర్ (రీడర్స్), గ్రంథాలయ అధికారి యాగంటి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రూ.లక్షల యంత్రం..నిరుపయోగం

- మూలకు చేరిన కియోస్క్
- సేవలందక రైతాంగం ఇక్కట్లు



**ఏలూరు మే 19 పెన్‌పవర్ :** దెందులూరు నయోజక వర్గం పెదపాడు మండలం:వీరమ్మకుంట గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో మొదలు పెట్టిన రైతు సేవా కేంద్రం నేటికి పూర్తికాలేదు.గ్రామంలో ఉన్న పంటపొలాలు కాస్తా చేపల చెరువులుగా మారాయి రైతు సేవా కేంద్రం లో అగ్రికల్చర్ అసిస్టెంట్ పోస్ట్‌ను రద్దు చేయడంతో ఆపోస్ట్‌ఖాళీ గా ఉంది.రైతు సేవా కేంద్రంలో సేవలు అందిచడానికి నియమించినికి నియమించిన అగ్రికల్చర్ అసిస్టెంట్ లేక పోవడంతో గ్రామానికి అందించిన కియోస్క్ పంచాయితీ కార్యాలయంలో మూలకు చేరింది.చేపల చెరువుల రైతులు తమకు కావాల్సిన ఎరువులు వివరాలు ఇందులో పేర్కోని నగదు చెల్లింపులు చేయాలి.దీని నిర్వహణకు సిబ్బంది లేక పోవడంతో చేపల చెరువులకు చెందిన రైతులు చేపల చెరువులకు కావలసిన మందులు,ఎరువులు పక్కగ్రామాలకు వెళ్లి తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని రైతులు వ్యాఖ్యానిస్తున్నారు.రైతు సేవా కేంద్రాన్ని పునరుద్దరించి వ్యవసాయ సహాయకుడిని నియమించి సేవలను అందుబాటులోకి తేవాలని రైతాంగం కోరుతోంది

## ముప్పర్రు గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు



**ఏలూరు మే 19 పెన్‌పవర్ :** దెందులూరు నియోజక వర్గం పెదపాడు మండలం ముప్పర్రు గ్రామంలో దోమల నివారణకు పంచాయితీ సిబ్బంది డ్రైన్‌లను శుభ్రపరచి దోమల మందును పిచికారి చేసి గ్రామంలో రసాయనాలు వెదజల్లారు.గ్రామంలో రోడ్ల వెంబడి ఉన్న చెత్తా చెదారాలను పారిశుధ్య సిబ్బందితో సేకరించి సంపద కేంద్రానికి తరలించినట్లు సచివాలయం కార్యదర్శి దినేష్ తెలిపారు.

# చెరులో వ్యర్ధాలు పారబోస్తున్నారు

- సంపద కేంద్రంలో వసతులు లేవు
- కేంద్రానికి రక్షణ కంచెలేదు-సంపద తయారీలేదు





**ఏలూరు మే 19 పెన్‌పవర్ :**చింతలపూడి నియోజక వర్గం లింగపాలెం మండలం కలరాయన గూడెం గ్రామంలో 2018లో ఉపాధిహామీ పథకం,స్వచ్ఛభారత్ లో భాగంగా సంపద కేంద్రాన్ని నిర్మించారు.తర్వాత దీని నిర్వహణను గాలికి వదిలేయడం ప్రస్తుతం మందుబాబులకు అడ్డాగా మారింది.చెత్తను బయట వేసి తగుల బెడుతున్నారు కానీ..గ్రేడింగ్ చేసి సంపద తయారీకి ఉపయోగించడం లేదు.ఎక్కడ చూపినా తాగి వదిలేసిన మద్యం సీసాలే కనిపిస్తున్నాయి. కేంద్రానికి వెనుక ఉన్న చెరువును చెత్తతో నింపేస్తున్నారు.చెరువు గట్టు సమీపంలో గ్రామంలో కోళ్లు,మాసం ,ఇంటి నిర్మాణ వ్యర్ధాలు వేస్తున్నారు.అవి చెరువు నీటిలో కలుస్తున్నాయి.కోళ్ల వ్యర్ధాలు దుర్వాసన వెదజల్లడంతో చెరువు వద్ద ఆహ్లాదంగా గడపడానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో అంతర్గత రహదారుల నిర్మాణానికి,సంపద కేంద్రం చుట్టూ కంచే ఏర్పాటు చేసేందుకు చేసిన ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు.అధికారులు స్పందించి గ్రామంలో అంతర్గత రహదారులను నిర్మించి,సంపద కేంద్రానికి కంచెఏర్పాటు చేసి,సంపద కేంద్రంలో సంపద తయారయ్యేలా చూడాలని, పారిశుధ్యసమస్యలు తలెత్తకుండా పారిశుధ్య నిర్వహణను మెరుగు పరచాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

# జాతీయ తేనెటీగల పెంపకం, తేనె మిషన్ ఆధ్వర్యంలో న్యూక్లియస్ స్టాక్ ప్రారంభోత్సవం -- రాయితీపై తేనెటీగల పెట్టెల పంపిణీ





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 19:**డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె), వెంకటరామన్నగూడెం నందు జాతీయ తేనెటీగల పెంపకం మరియు తేనె మిషన్ ఆధ్వర్యంలో "హనీ బీ క్వాలిటీ న్యూక్లియస్ స్టాక్ సెంటర్" ప్రారంభోత్సవం మరియు రైతులకు రాయితీపై తేనెటీగల పెట్టెలు, పరికరాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నమెంట్ విప్ మరియు తాడేపల్లిగూడెం శాసనసభ్యులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారు హాజరయ్యారు. అతిథిగా డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె. ధనుంజయరావు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డా. రూత్, రిజిస్ట్రార్ డా. ఎం. మాధవి, డీన్ ఆఫ్ హార్టికల్చర్ డా. బి. ప్రసన్న కుమార్, పరిశోధన సంచాలకులు డా. జి. రామానందం, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. ఎస్.ఎస్. విజయ పద్మ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు తేనెటీగల పెంపకం వ్యవసాయానికి అనుబంధంగా రైతులకు అదనపు ఆదాయం అందించే లాభదాయక రంగమని పేర్కొన్నారు. పంటల పరాగసంపర్కంలో తేనెటీగలు కీలక పాత్ర పోషించి దిగుబడులు మరియు నాణ్యతను పెంచుతాయని వివరించారు. తేనె, మైనం, పుప్పొడి, ప్రోపోలిస్ వంటి విలువైన ఉత్పత్తుల ద్వారా గ్రామీణ యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.

ఎన్ బి కె ఎహెచ్ ఎమ్ పథకం కింద కేవీకే వెంకటరామన్నగూడెంకు రూ. 92.728 లక్షల నిధులు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. ఇందులో తొలి విడతగా విడుదలైన రూ. 43.99 లక్షలతో తేనెటీగల పెంపకంపై రైతులు, గ్రామీణ యువత మరియు మహిళలకు శాస్త్రీయ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మూడు బ్యాచ్‌లలో మొత్తం 75 మంది లబ్ధిదారులకు వారం రోజులపాటు శిక్షణ అందించబడింది. అదేవిధంగా కేవీకేలో న్యూక్లియస్ కల్చర్ యూనిట్‌ను ఏర్పాటు చేయగా, రైతులకు 75 శాతం రాయితీపై 425 తేనెటీగల పెట్టెలు, తేనె సేకరణ యంత్రాలు మరియు 24 రకాల అనుబంధ పరికరాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ఒక యూనిట్ స్థాపనకు సాధారణంగా రూ. 25,000 వ్యయం అవుతుందని, ప్రస్తుతం ప్రభుత్వ రాయితీ ద్వారా రైతులు కేవలం రూ. 6,250 చెల్లించి యూనిట్‌ను ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. తేనె సమృద్ధిగా లభించే కాలంలో ప్రతి 30--45 రోజులకు సుమారు రూ. 10,000 వరకు ఆదాయం పొందవచ్చని, వార్షికంగా రూ. 50,000 నుండి రూ. 75,000 వరకు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని వివరించారు.

స్వచ్ఛమైన మరియు నాణ్యమైన తేనెకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో రైతులు, డ్వాక్రా మహిళలు, గ్రామీణ యువత తేనె ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పడి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో అసోసియేట్ డీన్ చలపతిరావు, ప్రధాన శాస్త్రవేత్తలు టి. సుశీల, ఈ. పద్మ, ఎన్. ఇమ్మాన్యూల్, కెవికె అధిపతి డా. సీఎహ్ కిరణ్ కుమార్. శాస్త్రవేత్తలు, అధికారులు, అధ్యాపకులు, రైతులు, గ్రామీణ యువత, మహిళా సంఘాల సభ్యులు మరియు పత్రికా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘ పిలుపు మేరకు ఎమ్మెల్యే బొలిశెట్టి కి వినతిపత్రం అందజేత



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 19:**ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘ పిలుపు మేరకు తాడేపల్లిగూడెం పట్టణ స్వర్ణకార సంఘ సభ్యులందరము ఏకమై షాపులు సెలవు పాటించి మన న్యాయమైన కోర్కెలను ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తెలియజేయడం జరిగింది...


ప్రభుత్వ పాలసీ మ్యాటర్ల కావున క్షుణ్ణంగా పరిశీలించి సీఎం గారికి మరియు కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసి మన స్వర్ణకారులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలియ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెదప్రోలు వెంకటాచార్యులు (భాస్కర్) పెద్దలు వీర్రాజు, కడారి వెంకటేశ్వరరావు, పెదప్రోలు సత్యనారాయణమూర్తి, సెక్రటరీ దాస రోజు నాగు, సాగర్, ఎల్ కృష్ణమోహన్, సారంపాటి ప్రసాద్, కడారి శ్రీనివాస్, పోతురాజు లక్ష్మీనారాయణ, ఆవుపాటి సాయి ప్రశాంత్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం

## - టీడీపీ తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,మే 19 :** దళిత డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంను దారుణంగా హత్య చేసి డోర్ డెలివరీ చేసిన అమానుష ఘటనకు మంగళ వారానికి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 13వ వార్డు ఇంచార్జ్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు కప్పల వెలుగు కుమారి, నగర దళిత విభాగం అధ్యక్షులు చాపల చిన్నరాజు ఆద్వర్యం లో అంబేద్కర్ నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్ పాల్గొని టిడిపి దళిత నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ, దళిత యువకుడిని ఎమ్మెల్సీ అనంతబాబు హత్య చేసి, మృతదేహాన్ని హతుడి ఇంటికే తీసుకెళ్లడం రాష్ట్ర రాజకీయ చరిత్రలో మానవత్వాన్ని తలదించుకునే ఘటనగా నిలిచిందన్నారు. బాధిత కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం జరగాలని, దోషులకు కఠిన శిక్ష పడే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జగన్ పాలనలో దళితులపై దాడులు, హత్యలు తప్ప, దళిత సంక్షేమం కోసం చేసింది ఏమీ లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కూటమి ప్రభుత్వం దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా పాలన సాగుతుందన్నరు. ఈ కార్యక్రమంలో బొర్రా చిన్ని, బంగార నాగేశ్వరావు, ఏలూరు దేవి, ప్రసాద్, ఎర్రం శెట్టి రాజకుమార్, నీలాపు వెంకటేశ్వ రరావు, రాయి అప్పన్న బాబు, నగర బోయిన రామకృష్ణ, పతివాడ సూరిబాబు, ముచ్చె రాము, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



# తోకలపల్లి మురుగు కాలువపై కొత్త రెగ్యులేటర్‌పై ఉంగుటూరు రైతుల విముఖత





**పెన్ పవర్, ఉంగుటూరు -- మే 19:**1200 ఎకరాల ముంపు ప్రమాదమని ఆందోళన

తోకలపల్లి ప్రధాన మురుగు కాలువపై రావులపర్రు వద్ద ఉన్న రెగ్యులేటర్ శిథిలావస్థకు చేరడంతో దానికి సుమారు అర కిలోమీటరు దూరంలో పడమర వైపు కొత్తగా రెగ్యులేటర్ నిర్మాణ పనులు చేపట్టారు. అయితే ఈ కొత్త రెగ్యులేటర్ వల్ల ఉంగుటూరు ఆయకట్టుకు చెందిన సుమారు 1200 ఎకరాల వరి పొలాలు వర్షాకాలంలో ముంపుబారిన పడే ప్రమాదం ఉందని ఉంగుటూరు రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయమై రైతు, మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, పత్తిపాటి దుర్గం తదితరులు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

నిడమర్రు మండలంలోని చిన్న నిండ్రకొలను, పెద్ద నిండ్రకొలను, బైనేపల్లి, ఆముదాలపల్లి, తోకలపల్లి తదితర ఆరు గ్రామాలకు చెందిన సుమారు 4500 ఎకరాల్లో చేపల చెరువులకు నీటి సరఫరా, అలాగే గ్రామాల్లోని చెరువులకు తాగునీటి అవసరాల కోసం ఇబ్బందులు తొలగించేందుకు రైతుల భాగస్వామ్యంతో, ఇరిగేషన్ శాఖ అధికారుల పర్యవేక్షణలో ఈ కొత్త రెగ్యులేటర్ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.

అయితే ఉంగుటూరు మండలానికి చెందిన తమ పొలాల్లోని మురుగు, వర్షం, వరద నీరు తోకలపల్లి కాలువ ద్వారా కొల్లేరులోకి వెళ్లాల్సి ఉందని, కొత్త రెగ్యులేటర్ నిర్మాణం జరిగితే నీటి ప్రవాహం అడ్డుపడి వరద నీరు పొలాల్లోనే నిలిచిపోయి ముంపు తప్పదని రైతులు స్పష్టం చేస్తున్నారు.

ఇదిలా ఉండగా సుమారు రూ.2 కోట్ల విలువైన ప్రాజెక్టు చేపట్టేటప్పుడు సంబంధిత రైతుల అభిప్రాయాలు తీసుకోకుండా అధికారులు నిర్ణయం తీసుకోవడం సబబు కాదని రైతులు వాదిస్తున్నారు.

నిడమర్రు మండలం రైతులంతా చందాలు వేసుకుని సొంత ఖర్చులతో రూ.2 కోట్లతో నిర్మిస్తున్న ఈ రెగ్యులేటర్‌పై అభ్యంతరాలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో పనులు కొనసాగుతాయా? నిలిచిపోతాయా? అనే అంశంపై స్థానికంగా చర్చ నడుస్తోంది.

# ఆటో యాక్సిడెంట్ లో గిరిజనుడు మృతి



**వై రామవరం, పెన్ పవర్, మే 19:** మంగళవారం ఉదయం అడ్డతీగల వెళు తున్న ఆటో మల్లవరం మామిళ్ళ వద్ద ప్రమాదానికి గురై కురసం చిన్నారావు అనే వ్యక్తి మృతి చెందాడని వై. రామవరం మండలం టిడిపి అధ్యక్షులు పొత్తూరు కాంతారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలో దేవరమడుగుల పంచాయతీ గొడుగు రాయి గ్రామానికి చెందిన చిన్నారావు మంగళవారం అడ్డతీగల సంతకు బయలుదేరారు అని తెలిపారు. అడ్డతీగల మండలం మల్లవరం మామిళ్ల వద్ద ఆటో ప్రమాదానికి గురైందని సంఘటన స్థలంలోనే చిన్నారావు చనిపోయాడని తెలిపారు. దాలిపాడు కు చెందిన ఆటో లో ఉన్న ఆ గ్రామస్తులు కూడా గాయాలయ్యాయని తెలిపారు. మంగళవారం ఆసుపత్రికి వెళ్లి క్షత గాత్రులను పరామర్శించడం జరిగిందని తెలిపారు.

# వైద్యం కోసం సొంత నిధులు,రూ.20వేలు సహాయం అందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 19:** ఇటీవల ప్రమాదానికి గురయ్యి, తీవ్రంగా గాయపడిన,గూడెం మండలం పుల్లాయ గూడెం గ్రామానికి చెందిన తానంకి శ్రీనివాస్ కు శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సొంత నిధులు 20వేల రూపాయలను మెరుగైన చికిత్స నిమిత్తం అందజేశారు.స్థానిక జనసేన కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ సేవా కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే భావంతో శక్తి మేరకు పేదలకు సహకారం అందిస్తున్నామని అన్నారు. జనసేన అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు.

ఆపదలో ఆదుకున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు తానంకి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడప ప్రసాద్, అడ్డగర్ల, సురేష్, పాలూరి వెంకటేశ్వరరావు, మైలవరపు గోపాలకృష్ణ, మద్దాల మణికుమార్, మైలవరపు రాజేంద్రప్రసాద్, నల్లగంచి రాంబాబు, బేతినగిరి, రామ లక్ష్మణ్, కూటమి నాయకులు పాల్గొన్నారు

# పెంటపాడు లో కిషోర్ వికాసం సమ్మర్ క్యాంపెయిన్





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మే 19:**కిషోర్ వికాసం సమ్మర్ క్యాంపెయిన్ 6 వ రోజు కార్యక్రమంలో భాగంగా పెంటపాడు మండలం పరిధిలోని రామచంద్రపురం లో ఈ కార్యక్రమం నిర్వహించరు. ఐసిడిఎస్ సూపెర్వైజర్ సీఎహ్ కె దుర్గ భవాని పాల్గొని ఈరోజు ఈ కార్యక్రమంలో పిల్లలకు బాలల హక్కులు మరియు ఫోక్సో యాక్ట్ అనే అంశం గురించి బాల బాలికలకు అవగాహన కలిగించడం జరిగినది. కార్యక్రమంలో పిల్లలకు హెచ్ ఐ వి మరియు ఎయిడ్స్ అనే అంశం గురించి వివరించడమైంది ఎయిడ్స్ అనేది అంటు వ్యాధి కాదు అంటించుకునే వ్యాధి దీనికి మందు లేదు నివారణ ఒక్కటే మార్గమని కావున మీ ఆరోగ్యం మీ భవిష్యత్ కి చాలా ముఖ్యమైనది పిల్లలకు అవగాహన చేశారు ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు, మరియు కిషోర్ బాలికలు, బాలురు హాజరైనారు.

# క్వారీ సెంటర్‌లో ఎబిసి సెంటర్ తనిఖీ



- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం , పెన్ పవర్, మే 19:**నగరంలో వీధి కుక్కల నియంత్రణ, ప్రజల భద్రత లక్ష్యంగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతోందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం క్వారీ సెంటర్‌లోని ఎబిసి (అనిమల్ బర్త్ కంట్రోల్) సెంటర్‌ను ఆయన పరిశీలించి అక్కడ జరుగుతున్న స్టెరిలైజేషన్, యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నగరంలోని వీధి కుక్కలకు శాస్త్రీయ విధానంలో స్టెరిలైజేషన్ ఆపరేషన్లు నిర్వహిస్తూ, రేబిస్ వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ అందిస్తున్నామని తెలిపారు. 2024 జూన్ 1 నుంచి ఇప్పటివరకు నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 25,865 వీధి కుక్కలను గుర్తించగా, అందులో 12,126 కుక్కలకు స్టెరిలైజేషన్ మరియు వ్యాక్సినేషన్ పూర్తి చేసినట్లు వెల్లడించారు. మిగిలిన 3,739 కుక్కలకు త్వరితగతిన వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మే 1 నుంచి నగరంలోని అన్ని వార్డుల్లో 10 వేల డోసులతో ప్రత్యేక యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ డ్రైవ్ కొనసాగు తోందన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే స్వీకరించి స్పందించేందుకు ప్రత్యేక టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయడంతో పాటు, వాటి పర్యవేక్షణ కోసం ప్రత్యేక సూపర్వైజర్‌ను కూడా నియమించినట్లు తెలిపారు.. ఐదేళ్ల పాలనలో పశువైద్య ఆసుపత్రులను పట్టించుకోని వారు సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే సి ఎస్ ఆర్ నిధులతో పశువైద్య ఆసుపత్రికి ఆధునిక పరికరాలు అందించామని చెప్పారు.. నగరంలో ఎక్కడైనా వీధి కుక్కల సమస్య తీవ్రంగా ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 70939 21991 కు సమాచారం అందించాలని, అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యల రమణ, అగురు ధన్ రాజ్, దుత్తరపు గంగాధర్, కేబుల్ మురళి, బేసరి చిన్ని, కానేటి ప్రభు, మోతా నాగలక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూతురిని హత్య చేసిన వ్యక్తిని రిమాండ్ కు తరలింపు..



కోరుకొండ సిఐ ఎస్ వి వి ఎస్ మూర్తి..

**కోరుకొండ, పెన్ పవర్, మే 19:** కూతురిని హత్య చేసిన వ్యక్తి ని కోరుకొండ పోలీసులు రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా కోరుకొండ పోలీస్ స్టేషన్లో సిఐ మూర్తి మీడియాతో మాట్లాడుతూ

గాదరాడ గ్రామానికి చెందిన రామవరపు రాజు అనే వ్యక్తి తన భార్యపై అనుమానంతో తరచూ గొడవలు పెట్టుకునే వేధింపులకు పాల్పడుతున్న ఉండేవాడు. ఈ నెపంతో సుమారు నెలరోజుల క్రింద అతని భార్య ఇద్దరు పిల్లలు ను తీసుకుని తన అమ్మమ్మతో కలిసి పాలచర్ల లోని తన బాబాయ్ ఇంటికి వెళ్లిపోయింది సుమారు 20 రోజుల అనంతరం రాజు గ్రామ పెద్దలు వెంట తీసుకుని పాలచర్లకు వెళ్లి కుటుంబ పెద్దల సమక్షంలో రాజి చేసుకున్నాడు తన ఇద్దరు పిల్లలను బాగా చూసుకుంటానని నమ్మబలికి పిల్లలను తిరిగి గాదరాడ గ్రామానికి తీసుకొచ్చాడు. అనంతరం రాజు మద్యం సేవించి గ్రామం రోడ్డుపై అందరూ చూస్తుండగా తన భార్య ఇంటికి రాకపోతే పిల్లలను చంపేస్తానని బెదిరించరు. తన భార్య కాపురానికి తిరిగి రాకపోవడంతో ఆమె పై కోపంతో తన చిన్నారి కుమార్తె లహరిని హత్య చేయాలని ఉద్దేశంతో ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారి లహరిని ఎత్తుకొని సమీపంలోని ఏడాకుల అప్పయ్యమ్మ ఆవరణంలో ఉన్న బావిలో పడేసి హత్య చేశాడు ఈ విషయమై మృతురాలి తల్లి నీలిమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోరుకుండ ఎస్సై రమేష్ కేసు నమోదు చేశారు ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు నార్త్ జోన్ డిఎస్పి సిహెచ్ జీవన పర్యవేక్షణలో కోరుకొండ సిఐ మూర్తి దర్యాప్తు చేపట్టి నిందితున్ని రాజును అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కోరుకొండ సిఐ మాట్లాడుతూ ప్రజలు మద్యం మరియు మాదకద్రవ్యాలు బానిసలై తమ కుటుంబాలు నాశనం చేసుకోవద్దని ముఖ్యంగా చిన్నపిల్లలకు ఆడవారి పట్ల అనుచితంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని తప్పవని సీఐ హెచ్చరించారు.

## చింతూరులో ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి



**చింతూరు, పెన్ పవర్, మే 19:**కమ్యూనిస్టు పార్టీ యోధుడు, పేదల పెన్నిధిగా పేరుగాంచిన పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చింతూరు శ్యామల వెంకటరెడ్డి స్మారక భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత సుందరయ్య చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు చింతా రాంబాబు, ఎస్కే షాజహాన్ మాట్లాడుతూ, పుచ్చలపల్లి సుందరయ్య కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని కొనియాడారు. భూస్వాముల దౌర్జన్యాలను ఎదిరిస్తూ పేదలు, చిన్నకారు రైతుల హక్కుల కోసం పోరాడిన మహానేతగా సుందరయ్య నిలిచారని తెలిపారు. భూమిలేని నిరుపేద రైతులకు తన సొంత భూములను దానం చేసి గొప్ప దాతగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లపు పెద్ద రాములు, పోడియం లక్ష్మణ్, ఎం రవి, కుంజా రవి, బాడీస గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## "ఒక కుటుంబం -- ఒక పారిశ్రామిక వేత్త" లక్ష్యంతో సమన్వయంగా పనిచేయాలి

ఉత్తమ జిల్లాల విధానాలను పోలవరం జిల్లాలో అమలు చేయాలి : కలెక్టర్ కే. దినేష్ కుమార్







**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మే 19 :**పరిశ్రమల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ, "ఒక కుటుంబం -- ఒక పారిశ్రామిక వేత్త" లక్ష్య సాధన కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పోలవరం జిల్లా కలెక్టర్ కే. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో వివిధ శాఖల పురోగతి, ప్రభుత్వ పథకాల అమలు, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధిపై ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "కౌసల్య" పోర్టల్‌పై గ్రామ, మండల స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వివిధ శాఖలు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి భౌతిక స్థాయిలో అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కార్యక్రమాల సమన్వయం కోసం జిల్లాలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.జిల్లాలో లభ్యమయ్యే స్థానిక ఉత్పత్తులు, సహజ సిద్ధ వస్తువులను గుర్తించి "స్వయంభూ" బ్రాండ్ కింద మార్కెటింగ్ చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ఉత్పత్తులకు మార్కెట్ విస్తరణ, నాణ్యత ప్రమాణాలు, బ్రాండింగ్ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

వ్యవసాయ రంగానికి సంబంధించి ఎరువుల డైవర్షన్ నివారణ చర్యలపై స్పష్టమైన నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్, ఎలినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు ముందస్తు సూచనలు అందించాలని వ్యవసాయ అనుబంధ శాఖలను అప్రమత్తం చేశారు. క్షేత్రస్థాయిలో శాఖల సర్వేలను సమాంతరంగా నిర్వహించే విధానాన్ని అవలంబించాలని సూచించారు.పీఎం కుసుమ్ పథకం కింద 5 నుండి 10 ఎకరాల భూమిలో 5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేసే అవకాశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 10,658 వెండర్ల ద్వారా స్లాబ్ గృహాలను గుర్తించినట్లు సమావేశంలో వెల్లడించారు. అదేవిధంగా ప్రభుత్వ భవనాలపై 27 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ యూనిట్ల ఏర్పాటు కోసం 1,150 భవనాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు.పరిశ్రమల శాఖ ప్రతిపాదనలపై సమీక్షిస్తూ గ్రేడ్-1 రబ్బర్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. డీఐఓ ఇండస్ట్రీస్, డీఎచ్ఓ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి రబ్బర్ ఉత్పత్తులను మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. పెద్ద కంపెనీలతో టైఅప్ అయ్యేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు.రాష్ట్ర స్థాయి కలెక్టర్ల సమావేశంలో చర్చించిన అంశాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్న కలెక్టర్, అన్ని శాఖలు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనితీరు మెరుగుపరుచుకుని ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగేలా కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు అధికారి, పరిశ్రమల శాఖ అధికారులు, వివిధ అనుబంధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మహిళ రోగి కి ప్రభుత్వం ఊపిరితిత్తుల మార్పిడి చేయించాలి

మాజీ ఎంపీ భరత్ రామ్ రూ. 50 వేల రూపాయల చెక్ లు పంపిణీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,మే 19 :**ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న మహిళ దుర్గా కు రాష్ట్ర ప్రభుత్వం ఊపిరితిత్తుల మార్పిడి చేయించాలని మాజీ ఎంపీ మార్గానీ భరత్ రామ్ అన్నారు. మంగళవారం మార్గాన్ని ఎస్టేట్లో జరిగిన కార్యక్రమంలో ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న దుర్గా కు, అమిర్ భాష మిత్రబృందం రూ 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులు మాజీ ఎంపీ భరత్ రామ్ అందజేశారు. ఈ సందర్భంగా భరత్ రామ్ మాట్లాడుతూ మార్గాన్ని ఫౌండేషన్ ద్వారా దుర్గా కు గతంలో ఆర్థిక సహాయం అందించామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అను యాదవ్ రూ 1. 50 లక్షలు విలువ గల బంగారు చైన్ దుర్గ దేవికి అందించినట్లు వివరించారు. మార్పిడి ఆపరేషన్ కు సుమారు రూ 50 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారని, ఆరోగ్యశ్రీలో ఈ వ్యాధికి నిధులు మంజూరు అయ్యే అవకాశం లేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ లు మహిళ ఆపరేషన్ కు నిధులు కేటాయించి మహిళ ప్రాణాలు కాపాడాలని కోరారు . ఈ సందర్భంగా అమిర్ భాష మిత్రబృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మార్గాన్ని ఫౌండేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డుగూడెం వద్ద డీసీఎం వ్యాన్ దగ్ధం

డ్రైవర్, క్లీనర్ సురక్షితం. కేసు నమోదు



**చింతూరు, పెన్ పవర్, మే 19:**బొడ్డుగూడెం గ్రామం సమీపంలో మంగళవారం తెల్లవారుజామున డీసీఎం వ్యాన్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో డ్రైవర్, క్లీనర్ తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. చింతూరు సీఐ గోపాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన అర్జుని డొంగార రావు డ్రైవర్‌గా, సుదిమా ఠాకూర్ క్లీనర్‌గా పనిచేస్తున్నారు. వీరు కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లా ఐఎఫ్‌జీఎల్ రిఫ్రాక్టరీ సంస్థకు ఒడిశా రాష్ట్రంలోని రూర్కెలా ఐఎఫ్‌జీఎల్ రిఫ్రాక్టరీస్ నుంచి ఐరన్ క్లెన్సింగ్ మెటీరియల్ అనే రసాయన పొడిని డీసీఎం వ్యాన్ (కేఏ 15 ఏ 9951) లో లోడ్ చేసుకుని ఈ నెల 16న ప్రయాణం ప్రారంభించారు. మంగళవారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో చింతూరు మండలం బొడ్డుగూడెం గ్రామానికి సమీపంలోకి రాగానే వ్యాన్ ఇంజన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గమనించిన డ్రైవర్, క్లీనర్ వెంటనే వాహనం నుంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. అయితే కొద్ది సేపటికే మంటలు వ్యాన్ మొత్తం వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది కూనవరం నుంచి ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనపై డ్రైవర్, క్లీనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చింతూరు సీఐ గోపాలకృష్ణ తెలిపారు.

## లక్కవరం గ్రామంలో శాంతి కమిటీ సమావేశం

మద్యం, గంజాయి, సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన ఏ ఎస్ పి హేమంత్



**పెన్ పవర్, మే 19** పోలవరం జిల్లా చింతూరు మండలం చదలవాడ గ్రామ పంచాయతీ పరిధిలోని లక్కవరం గ్రామంలో మంగళవారం సాయంత్రం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. మోతుగూడెం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి అదనపు పోలీస్ సూపరింటెండెంట్ బి హేమంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి హేమంత్ మాట్లాడుతూ, గతంలో గ్రామంలో చోటుచేసుకున్న హత్యలు, మద్యం మత్తులో తీసుకున్న ఆవేశపూరిత నిర్ణయాల వల్ల కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు. ఇలాంటి ఘటనలు గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు. అలాగే గంజాయి వినియోగం, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల రక్షణ, భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. చట్టాలను గౌరవిస్తూ గ్రామాల్లో శాంతియుత వాతావరణం కొనసాగించేందుకు పోలీసులకు సహకరించాలని గ్రామస్థులను కోరారు. ఈ సమావేశంలో సుమారు 150 మంది గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సి హెచ్ గోపాలకృష్ణ, మోతుగూడెం సబ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ నస్సిర్ హుసైన్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## "రిక్షా డ్రామాలతో ప్రజలను మభ్యపెట్టలేరు"

- జగన్ హయాంలోనే ఇంధన భారం పెరిగిందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విమర్శ






**రావులపాలెం పెన్ పవర్ మే 19:** పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వైసీపీ చేపడుతున్న నిరసనలు రాజకీయ నాటకాలేనని బండారు సత్యానందరావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన, వైసీపీ నాయకులు రిక్షాలు తొక్కుతూ చేస్తున్న నిరసనలు ప్రజల్లో హాస్యాస్పదంగా మారాయని వ్యాఖ్యానించారు.జగన్ పాలనలోనే రాష్ట్రంలో ఇంధన ధరలు భారీగా పెరిగాయని గుర్తు చేసిన ఎమ్మెల్యే, కేంద్ర పన్నులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం విధించిన అదనపు సెస్ కారణంగా ప్రజలపై మరింత భారం పడిందన్నారు. రోడ్ డెవలప్మెంట్ సెస్ పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేసినా, రోడ్ల పరిస్థితి మాత్రం అధ్వాన్నంగా మారిందని ఆరోపించారు.వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో దేశంలోనే అత్యధిక పెట్రోల్, డీజిల్ ధరలు ఆంధ్రప్రదేశ్‌లో నమోదయ్యాయని పేర్కొన్నారు. అప్పట్లో ప్రతిపక్షంగా తెలుగుదేశం పార్టీ నిరసనలు తెలపగా, వైసీపీ నేతలు వాటిని తప్పుబట్టారని గుర్తుచేశారు. ఇప్పుడు అదే పార్టీ నేతలు రిక్షాలు తొక్కుతూ ధర్నాలు చేయడం రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు.ప్రస్తుతం అంతర్జాతీయ పరిణామాల ప్రభావంతో ముడి చమురు ధరలు పెరిగాయని,ఇరాన్--ఇజ్రాయిల్--అమెరికా మధ్య ఉద్రిక్తతలే ఇందుకు ప్రధాన కారణమని తెలిపారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, వైసీపీ నాయకులు రాజకీయ డ్రామాలకు స్వస్తి చెప్పాలని సూచించారు.

## దళితుల అణచివేతకు వైసీపీ పాలన నిదర్శనం

- వీధి సుబ్రహ్మణ్యం, డాక్టర్ సుధాకర్ ఘటనలను మరువలేం
- ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**రావులపాలెం పెన్ పవర్ మే 19:** వైసీపీ పాలనలో దళితులు, బహుజన వర్గాలపై జరిగిన దాడులు రాష్ట్ర రాజకీయ చరిత్రలో మచ్చగా నిలిచాయని బండారు సత్యానందరావు విమర్శించారు. మంగళవారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో వీధి సుబ్రహ్మణ్యం వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు వద్ద డ్రైవర్‌గా పనిచేసిన వీధి సుబ్రహ్మణ్యం హత్య రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిందన్నారు. చిన్న వివాదం కారణంగా జరిగిన ఆ దారుణ ఘటనలో నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోకుండా అప్పటి ప్రభుత్వం వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి అవమానకరమన్నారు. ప్రజా ప్రతినిధి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొన్నప్పటికీ అతనిని పదవిలో కొనసాగించడం జగన్ ప్రభుత్వ వైఖరికి నిదర్శనమన్నారు.అలాగే కరోనా సమయంలో పీపీఈ కిట్లు కోరినందుకు డాక్టర్ సుధాకర్ను రాజకీయంగా, సామాజికంగా వేధింపులకు గురిచేసిన ఘటనను గుర్తుచేశారు. ప్రశ్నించిన వారిని అణచివేయడం వైసీపీ పాలన లక్షణమైందని విమర్శించారు.

దళిత సంక్షేమ పథకాల విషయంలోనూ గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించిన ఎమ్మెల్యే, చంద్రబాబు హయాంలో అమలైన అనేక పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు తొలగించడం దళిత సమాజాన్నిఅవమానపరచడమేనన్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఈ ఏడాది బడ్జెట్‌లో రూ. 18 వేల కోట్లు కేటాయించడంతో పాటు, ఎస్సీ-ఎస్టీ పారిశ్రామికవేత్తలకు సబ్సిడీలు, విద్యార్థులకు కార్పొరేట్ విద్య, రైతులకు వ్యవసాయ యాంత్రీకరణలో 50 శాతం రాయితీలు, మహిళలకు డ్వాక్రా రుణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించడమే కాకుండా, అదనపు విద్యుత్ విక్రయం ద్వారా ఆదాయం వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ సంక్షేమ కార్యక్రమాలను దళిత యువతలో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ నాయకులకు సూచించారు.

## అన్నా క్యాంటీన్ నిర్వహణను పరిశీలించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మే 19:** పేదలకు తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక అన్నా క్యాంటీన్ల నిర్వహణ సమర్థంగా, సేవా దృక్పథంతో కొనసాగాలని ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీష దేవి అన్నారు.పోలవరం జిల్లా కేంద్రమైన రంపచోడవరంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌ను ఆమె మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, వంట నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసిన ఎమ్మెల్యే, ఆహారం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో అమలు చేస్తున్న అన్నా క్యాంటీన్ పథకం పేదల ఆకలి తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజలకు అందించే ఆహార పదార్థాలు నాణ్యతతో పాటు పరిశుభ్రంగా ఉండేలా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అన్నా క్యాంటీన్‌కు వచ్చే ప్రతి ఒక్కరిని గౌరవప్రదంగా ఆదరించాలని, సేవలలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా చూడాలని ఆమె అధికారులకు, సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అనంతమోహన్, సింహాచలం, బాపన్నదొర, నాగన్నదొర, అబ్బాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## జన్ భాగీదారీ అభియాన్ కార్యక్రమాల వివరాలు వెంటనే పోర్టల్‌లో నమోదు చేయాలి: కలెక్టర్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మే 19:** జన్ భాగీదారీ అభియాన్ కార్యక్రమాల అమలులో భాగంగా నిర్వహిస్తున్న ఐఈసీ ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను సంబంధిత శాఖల అధికారులు నిరంతరం ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదేశించారు.

మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో చేపడుతున్న ప్రచార కార్యక్రమాల పురోగతిని ప్రతిరోజూ సమీక్షిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 128 గ్రామాల్లో నిర్వహించిన మొత్తం 896 క్యాంపుల్లో ఇప్పటివరకు 239 క్యాంపుల వివరాలు మాత్రమే పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడగా, ఇంకా 657 క్యాంపుల వివరాలు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. ప్రస్తుతం మొత్తం అప్‌లోడ్ శాతం 27 మాత్రమే నమోదైనట్లు పేర్కొన్నారు.మండలాల వారీగా పరిశీలిస్తే రాజవొమ్మంగి మండలంలో 154 క్యాంపులకు గాను 102 క్యాంపుల వివరాలు అప్‌లోడ్ చేసి 66 శాతం పురోగతి సాధించగా, అడ్డతీగల మండలంలో 105 క్యాంపులకు గాను 19, మారేడుమిల్లి మండలంలో 91కి గాను 9, రంపచోడవరం మండలంలో 126కి గాను 31 క్యాంపుల వివరాలు మాత్రమే అప్‌లోడ్ అయినట్లు తెలిపారు.అదేవిధంగా గంగవరం మండలంలో 147 క్యాంపులకు గాను 69 క్యాంపుల వివరాలు నమోదు కాగా, దేవీపట్నం మండలంలో 112 క్యాంపులకు సంబంధించి ఒక్క వివరమూ అప్‌లోడ్ కాలేదని వెల్లడించారు. వై.రామవరం మండలంలో 161 క్యాంపులకు గాను కేవలం 9 క్యాంపుల వివరాలు మాత్రమే పోర్టల్‌లో నమోదు చేయబడినట్లు పేర్కొన్నారు.అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ప్రతిరోజూ నిర్వహించిన కార్యక్రమాల వివరాలను వెంటనే పోర్టల్‌లో నమోదు చేసి అప్‌లోడ్ శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## బంగారం ధరల పెరుగుదలతో కుదేలైన స్వర్ణకారుల జీవనోపాధి

**కొత్తపేటలో స్వచ్ఛంద బంద్ నిర్వహించి వినతి పత్రం సమర్పణ**




**కొత్తపేట,పెన్ పవర్,మే 19:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా స్వర్ణకార సంఘం పిలుపు మేరకు కొత్తపేటలో మంగళవారం స్వర్ణకారులు భారీ స్థాయిలో స్వచ్ఛంద బంద్ నిర్వహించారు. బంగారం ధరలు అమాంతం పెరగడం, వ్యాపారాలు పూర్తిగా మందగించడం వల్ల తమ జీవనోపాధి తీవ్ర సంక్షోభంలో పడిందని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.'శ్రీ కామాక్షి స్వర్ణకార సంఘం -- కొత్తపేట' ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బంద్‌కు స్థానిక స్వర్ణకారులు, వ్యాపారులు విశేషంగా స్పందించారు. తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సంఘ నాయకులు తహసిల్దార్ కార్యాలయం కొత్తపేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తమ ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు రోజురోజుకు పెరుగుతుండటంతో కొనుగోళ్లు తగ్గిపోయాయని, దీనివల్ల చిన్న స్థాయి స్వర్ణకారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధి కోల్పోయి కుటుంబ పోషణ కూడా భారంగా మారిందన్నారు. చేతివృత్తులపై ఆధారపడి జీవించే కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సహాయం, రుణ సౌకర్యాలు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బంగారం, వెండి కొనుగోళ్లపై చేసిన వ్యాఖ్యల ప్రభావం కూడా మార్కెట్‌పై పడిందని, ప్రజల్లో కొనుగోళ్లపై అనిశ్చితి నెలకొన్నదని స్వర్ణకారులు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వర్ణకారుల సమస్యలను గుర్తించి ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.స్వర్ణకారుల హక్కుల సాధన, వృత్తి పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, నాయకులు వీర మల్ల జేజి, రామోజీ నాగేశ్వరావు, కాకరపర్తి శ్రీనివాసు, పొడగట్లపల్లి బ్రహ్మాజీ, తామరపల్లి బ్రహ్మానందం, దుద్దిపూడి సత్తిబాబు, కరప మణికంఠ, కాకరపర్తి సుందరం, తామరపల్లి ప్రసాద్‌తో పాటు పెద్ద సంఖ్యలో స్వర్ణకారులు, కార్మికులు పాల్గొన్నారు.

## మంచి ఆహార అలవాట్లతో ఐబీడీ నియంత్రణ సాధ్యం



**కాకినాడ, పెన్ పవర్,మే19:** స్థానిక సాయి భార్గవ స్కానింగ్ సెంటర్‌లో డా అడ్డాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా వెంకన్న బాబు ప్రజలకు జీర్ణకోశ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ ఐబీడీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇన్ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ (ఐబీడీ) గురించి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ఇన్ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ అనేది జీర్ణవ్యవస్థలో వచ్చే దీర్ఘకాలిక వాపు వ్యాధి అని తెలిపారు.ఇది పూర్తిగా నయం కాకపోయినా మంచి ఆహార అలవాట్లు, జీవనశైలి మార్పులతో నియంత్రించవచ్చున్నారు.డా వెంకన్న బాబు మాట్లాడుతూ ఐబీడీలో ప్రధానంగా క్రోన్స్ వ్యాధి, అల్సరేటివ్ కొలైటిస్ అనే రెండు రకాలున్నాయని వివరించారు. తీవ్రమైన కడుపు నొప్పి, రక్తంతో కూడిన విరేచనాలు, అలసట, బరువు తగ్గడం,ఆకలి మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. అధిక జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఆహారం,తక్కువ ఫైబర్,మానసిక ఒత్తిడి,ధూమపానం వంటివి ఈ వ్యాధికి కారణమవుతాయని చెప్పారు.లక్షణాలు కనిపించిన వెంటనే గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డా చిట్ల కిరణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

## కాట్రావులపల్లిలో కిషోరి వికాసం వేసవి శిక్షణా తరగతులు




**జగ్గంపేట, పెన్ పవర్, మే 19:** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామ సచివాలయంలో కిషోరి వికాసం వేసవి శిక్షణ తరగతులు నిర్వహించారు. సిడిపిఓ పూర్ణిమ పిల్లలకు చట్టాలపై అవగాహన కల్పించారు. లైంగిక నేరాల నుండి బాలల రక్షణ చట్టం 2012, బాల్య వివాహ నిషేధ చట్టం, గృహహింస నుండి మహిళల రక్షణ చట్టం 2005, ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం, మంచి స్పర్శ చెడు స్పర్శ అంశాలపై వివరించారు. కిశోర బాలబాలికల భద్రత, హక్కులు, చట్టాలపై చైతన్యం కల్పించడమే కిషోరి వికాసం కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని సిడిపిఓ పూర్ణిమ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఓ శ్రీనివాస్, సూపర్వైజర్ సునీత, పంచాయతీ కార్యదర్శి దుర్గ, మహిళా పోలీసులు ప్రియాంక, అహమద్ ఉన్నిశ, వెల్ఫేర్ అసిస్టెంట్ దుర్గ భవాని, విఒఎలు కాంతమ్మ, వీర గౌరీ, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## 23న కాకినాడ జిల్లా దిశ కమిటీ సమావేశం

**కాకినాడ, పెన్ పవర్,మే19:** తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అధ్యక్షతన కాకినాడ జిల్లా అభివృద్ధి సమన్వయం, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఈ నెల 23వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టరేట్‌లోని వివేకానంద సమావేశ హాలులో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరీంధిర ప్రసాద్ తెలిపారు.ఈ సమావేశానికి దిశ కమిటీ గౌరవ సభ్యులు అందరూ హాజరు కావాలని కోరారు. అలాగే జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.

# రిటైర్మెంట్ ప్రకటించని మీా ధోని.. చెపాక్‌లో భావోద్వేగానికి గురైన ఫ్యాన్స్! 2027లో 'తలా' రీఎంట్రీ?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూసిన క్షణం రానే వచ్చింది. సోమవారం రాత్రి చెపాక్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్ ముగిసిన తర్వాత.. టీమిండియా లెజెండ్ మహేంద్ర సింగ్ ధోని రిటైర్మెంట్ ప్రకటిస్తారనే ఊహాగానాలు గట్టిగా వినిపించాయి. కానీ, ధోని మరోసారి తన రిటైర్మెంట్‌పై ఎలాంటి అధికారిక ప్రకటన చేయకుండా సస్పెన్స్ కొనసాగించడంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

**నో రిటైర్మెంట్:**
సన్‌రైజర్స్‌తో మ్యాచ్ ముగిసిన అనంతరం, ధోని సీఎస్‌కే జట్టు సభ్యులతో కలిసి మైదానంలో కాసేపు తిరిగారు. కిక్కిరిసిపోయిన ఎంఏ చిదంబరం స్టేడియం (చెపాక్) మొత్తం 'ధోని.. ధోని..' అనే నినాదాలతో హోరెత్తిపోయింది. ఈ సీజన్‌లో చెన్నైకి ఇదే చివరి హోమ్ మ్యాచ్ కావడంతో.. 'తలా' తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటిస్తాడని ఫ్యాన్స్ భావించారు. కానీ, ధోని మౌనంగానే ఉండిపోవడంతో, ఆయన వచ్చే ఏడాది (IPL 2027) కూడా ఆడబోతున్నాడనే కొత్త ఆశలు చిగురించాయి.

**గాయం కారణంగా మ్యాచ్‌కు దూరం:**
గాయం కారణంగా సన్‌రైజర్స్‌తో జరిగిన ఈ కీలక మ్యాచ్‌లో ధోని బరిలోకి దిగలేదు. అయినప్పటికీ, మ్యాచ్ ముగిశాక ఆయన స్టేడియంలోకి అడుగుపెట్టడమే ఆ రాత్రికి అతి పెద్ద హైలైట్‌గా నిలిచింది. అంతకుముందు, స్టేడియం స్టాండ్స్‌లో ధోని భార్య సాక్షి ధోనితో పాటు ఆయన చిన్ననాటి స్నేహితుడు 'చిత్తు' కూడా కనిపించడంతో.. ఇది ధోనికి ఫేర్‌వెల్ (వీడ్కోలు) మ్యాచ్ కాబోతుందనే ప్రచారం ఊపందుకుంది.

**హర్భజన్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు:**
మాజీ టీమిండియా స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఈ విషయంపై స్పందిస్తూ.. ఒకవేళ ధోని ఈ సీజన్‌తో ఐపీఎల్‌కు గుడ్ బై చెప్పకపోతే, చెన్నై మైదానంలోనే తన చివరి టీ20 మ్యాచ్ ఆడాలనే తన పాత వాగ్దానాన్ని నెరవేర్చడానికి ఆయన వచ్చే ఏడాది ( కూడా బరిలోకి దిగుతాడని అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. కాగా ధోని ఐపీఎల్ భవిష్యత్తుపై ప్రస్తుతానికి ఎలాంటి అధికారిక క్లారిటీ లేదు. కానీ తమ ప్రియమైన క్రికెటర్ 'తలా' మళ్లీ పసుపు రంగు జెర్సీ ధరించి ఐపీఎల్ 2027లో చెపాక్ పిచ్‌పై అడుగుపెట్టాలని కోట్లాది మంది ఎంఎస్ అభిమానులు బలంగా కోరుకుంటున్నారు.

# రిషభ్ పంత్‌కి బీసీసీఐ బిగ్ షాక్.. వైస్ కెప్టెన్‌గా కేఎల్ రాహుల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆఫ్ఘనిస్తాన్‌తో జరగబోయే ఏకైక టెస్ట్ మ్యాచ్, అలాగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి మంగళవారం జట్లను ప్రకటించింది. చీఫ్ సెలక్టర్ అజిత్ అగర్కర్, బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా నేతృత్వంలో జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రెండు ఫార్మాట్లకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, వైస్ కెప్టెన్సీ మార్పులు, సీనియర్ల విశ్రాంతి, కొత్త ఆటగాళ్ల ఎంపిక హాట్ టాపిక్‌గా మారింది.

**వైస్ కెప్టెన్‌గా కేఎల్ రాహుల్:**
వైట్-బాల్ క్రికెట్‌లో వరుసగా విఫలమవుతూ గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్న స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్‌కు కాస్త ఒత్తిడి తగ్గించేందుకు సెలక్టర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. అతన్ని టెస్ట్ వైస్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించి, ఆ బాధ్యతలను కేఎల్ రాహుల్‌కు అప్పగించారు. అయితే పంత్ కేవలం వికెట్ కీపర్ బ్యాటర్‌గా జట్టులో కొనసాగుతాడు.

**జడేజా, బుమ్రాలకు రెస్ట్:**
వర్క్ లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా సీనియర్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాలకు టెస్ట్ క్రికెట్ నుంచి రెస్ట్ ఇచ్చారు. వారి స్థానాల్లో గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబేలను ఎంపిక చేశారు. జడేజా టెస్టుల్లో ఇప్పటికీ నంబర్ వన్ స్పిన్నర్ అని అగర్కర్ స్పష్టం చేసినప్పటికీ, వన్డేల్లో మాత్రం అతని భవిష్యత్తుపై సస్పెన్స్ నెలకొంది. రాబోయే సౌతాఫ్రికా టూర్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని టీమిండియా మేనేజ్‌మెంట్ వన్డేల్లో జడేజా కంటే అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ లాంటి ఇతర యువ బౌలర్ల వైపు చూస్తున్నట్లు హింట్ ఇచ్చింది.

**ఫిట్‌నెస్ ఆధారంగా రోహిత్, హార్దిక్ ఎంపిక:**
వన్డే జట్టులో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. కానీ, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యాల ఎంపిక వారి ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా గాయంతో బాధపడుతూ ప్లేయింగ్ ౹౹× కి దూరంగా ఉన్నాడు. నెట్స్‌లో ఒంటరిగా బ్యాటింగ్ చేస్తూ కనిపిస్తున్నాడు. రోహిత్ శర్మ సైతం ఫామ్‌లో ఉన్నా, 50 ఓవర్ల పాటు ఫీల్డింగ్ చేసేంత ఫిట్‌గా ఉన్నాడా లేదా అనే సందేహాలు ఉన్నాయి. వీరు గనుక ఫిట్‌నెస్ నిరూపించుకోకపోతే టీమ్‌లో మార్పులు ఉంటాయి.

**ఆఫ్ఘనిస్తాన్ సిరీస్‌కు భారత జట్లు ఇవే:**

**టెస్ట్ జట్టు:**
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), సాయి సుదర్శన్, రిషభ్ పంత్, దేవదత్ పడిక్కల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, మానవ్ సుతార్, గుర్నూర్ బ్రార్, ధ్రువ్ జురెల్, హర్ష్ దూబే.

**వన్డే జట్టు:**
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మలి, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యాలి, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే.

# ఈడెన్ గార్డెన్స్‌లో హిట్‌మ్యాన్ రచ్చ.. కేకేఆర్ కోచ్‌ను ఇమిటేట్ చేస్తూ క్లీన్ బౌల్డ్ చేసిన రోహిత్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరగబోయే హై-వోల్టేజ్ మ్యాచ్‌కు ముందు ముంబై ఇండియన్స్ జట్టు ఈడెన్ గార్డెన్స్ మైదానంలో ముమ్మరంగా ప్రాక్టీస్ చేస్తోంది. ఈ ప్రాక్టీస్ సెషన్‌లో 'హిట్‌మ్యాన్' రోహిత్ శర్మ తన ట్రేడ్‌మార్క్ హ్యూమర్‌తో సహచర ఆటగాళ్లని మొహాల్లో నవ్వులు పూయించారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది.

**భాయ్.. ఏంటి ఈ హైప్?:**
ప్రాక్టీస్ సెషన్ సమయంలో రోహిత్ శర్మ బౌలింగ్ వేయడానికి సిద్ధమవడంతో ముంబై ఇండియన్స్ ఆటగాళ్లంతా ఒక్కసారిగా అలజడి సృష్టించారు. రోహిత్ బౌలింగ్ ప్రాక్టీస్‌ను విపరీతంగా పొగుడుతూ, కావాలనే పెద్ద 'హైప్' క్రియేట్ చేస్తూ రోహిత్‌ను ఆటపట్టించడం ప్రారంభించారు. దీనిపై హిట్‌మ్యాన్ తనదైన శైలిలో స్పందించాడు. "భాయ్.. ఏంటి ఈ హైప్? అంటే నేనేమైనా రెగ్యులర్ బౌలర్‌నా ఏంటి!" అంటూ హిట్‌మ్యాన్ వేసిన సెటైర్‌కు అక్కడున్న ఆటగాళ్లంతా పొట్టచెక్కలయ్యేలా నవ్వుకున్నారు. ఐపీఎల్ వంటి హై-ప్రెజర్ టోర్నమెంట్‌లో ఇలాంటి సరదా క్షణాలు జట్టు వాతావరణాన్ని తేలికగా పరచడానికి ఎంతగానో సహాయపడతాయి.


**కేకేఆర్ కోచ్ యాక్షన్‌ను దింపేసిన హిట్‌మ్యాన్:**
అక్కడితో ఆగని రోహిత్ శర్మ.. ముంబై మాజీ సహచరుడు, ప్రస్తుత కేకేఆర్ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్‌ను టార్గెట్ చేశాడు. కేకేఆర్ నెట్స్‌లో ఉన్న నాయర్‌ను గట్టిగా పిలిచిన రోహిత్.. ఆయన మీడియం పేస్ బౌలింగ్ యాక్షన్‌ను అచ్చం అలాగే ఇమిటేట్ (అనుకరిస్తూ) చేస్తూ బౌలింగ్ వేశాడు. ఇక రోహిత్ వేసిన ఆ బంతి నేరుగా వెళ్లి మిడిల్ స్టంప్‌ను ఎగరగొట్టింది. తాను వికెట్ తీశాననే విషయం ఆలస్యంగా గమనించి హిట్‌మ్యాన్ షాక్‌కు గురయ్యాడు. అతడు చేసిన ఈ అల్లరి, ఇమిటేషన్ చూసి అభిషేక్ నాయర్‌తో పాటు ముంబై, కోల్‌కతా క్యాంప్‌లోని ప్లేయర్స్ ఒక్కసారిగా నవ్వేశారు. ముంబై ఇండియన్స్ ఈ ఫన్నీ వీడియోను సోషల్ మీడియాలో పంచుకోగా.. అది కాస్తా నెట్టింట వైరల్‌గా మారింది.

**2027 వరల్డ్ కప్ లక్ష్యం:**
దేశవాళీ క్రికెట్ రోజుల నుంచి రోహిత్ శర్మ, అభిషేక్ నాయర్‌లు అత్యంత ఆప్తమిత్రులు. గౌతమ్ గంభీర్ కోచింగ్ స్టాఫ్‌లో నాయర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. రోహిత్ శర్మ 2027 వన్డే వరల్డ్ కప్ ఆడటమే లక్ష్యంగా పెట్టుకోగా.. ఆఫ్ సీజన్‌లో రోహిత్ ఫిట్‌నెస్ సాధించడంలో అభిషేక్ కోచింగ్ ఎంతో సహాయపడింది. అంతటి ప్రాణస్నేహితుడు కావడంతోనే రోహిత్ మైదానంలో అంతలా ఆట ఆటపట్టించాడు.

# పెళ్లిళ్లు పెటాకులు కావచ్చు: వివాహ బంధంపై యువ నటి విరక్తి







షామా సికిందర్ తన బీచ్‌సైడ్ గ్లామ్ లుక్‌తో మంటలను సృష్టించి

బాలీవుడ్ స్టార్ కిడ్, యంగ్ హీరోయిన్ సారా అలీ ఖాన్ వివాహ బంధంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను నటించిన తాజా సినిమా ప్రమోషన్లలో భాగంగా వివాహ బంధంపై మాట్లాడిన సారా.. పెళ్లిళ్లు పెటాకులు కావొచ్చునని సంచలన వ్యాఖ్యలు చేసారు. తాను పెళ్లిని కేవలం ఒక అందమైన ఊహలా చూడనని, చాలా ప్రాక్టికల్ కోణంలోనే వీక్షిస్తానని క్లారిటీ ఇచ్చారు. తన వ్యక్తిగత జీవితంలో వివాహ బంధాలు విచ్ఛిన్నమవ్వడం కళ్లారా చూసినందువల్లే తనకు ఇలాంటి ఆలోచనలు వచ్చాయని ఆమె ఓపెన్ అయ్యారు.దఆయుష్మాన్ ఖురానా, రకుల్ ప్రీత్ సింగ్, వామిఖా గబ్బిలతో కలిసి ఆమె నటించిన -పతి పత్ని ఔర్ వో దో- చిత్రం మే 15న విడుదలై.. కేవలం మూడు రోజుల్లోనే దేశవ్యాప్తంగా 17.53 కోట్ల నెట్ కలెక్షన్లతో మంచి ఓపెనింగ్స్ సాధించింది. ఈ సినిమా ప్రచార కార్యక్రమాలలో పెళ్లి, వ్యక్తిగత జీవితం గురించి సారా ఘాటుగా మాట్లాడింది.

సారా అలీ ఖాన్ తల్లిదండ్రులైన సైఫ్ అలీ ఖాన్, అమృతా సింగ్‌లు 1991లో పెళ్లి చేసుకుని.. 13 ఏళ్ల వైవాహిక జీవితం తర్వాత 2004లో విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత సైఫ్ అలీ ఖాన్ మరో నటి కరీనా కపూర్‌ను రెండో వివాహం చేసుకోగా.. సారా తల్లి అమృతా సింగ్ మాత్రం పిల్లల బాధ్యతలు చూసుకుంటూ ఒంటరిగానే ఉండిపోయారు. ఈ చేదు నిజాలను దగ్గరగా చూసిన సారా.. పెళ్లిళ్లు కొన్నిసార్లు అనుకోని విధంగా పెటాకులు కావచ్చునని... అందుకే తొందరపడి బంధాలలోకి దూకడం కంటే వేచి చూడటం మంచిదని అభిప్రాయపడ్డారు. తప్పుడు నిర్ణయాలు తీసుకుని ఇబ్బంది పడటం కంటే... జీవితానికి సరిపోయే -కరెక్ట్- వ్యక్తి కోసం ఎంత కాలమైనా నిరీక్షించడమే ఉత్తమమని సారా స్పష్టం చేశారు.

కేవలం సమాజం కోసం లేదా ఒక భాగస్వామి ఉండాలి కదా అనే కారణంతో పెళ్లి చేసుకోవడం తనకు అస్సలు ఇష్టం లేదని సారా కుండబద్దలు కొట్టారు. ఒకవేళ సరైన వ్యక్తి దొరకకపోతే జీవితాంతం పెళ్లి చేసుకోకుండా ఒంటరిగా ఉండటానికి కూడా తాను మానసికంగా సిద్ధమేనని ప్రకటించారు. తన జీవితంలో ఏదో వెలితి ఉందని... దాన్ని పూర్తి చేయడానికి మరొకరు రావాల్సిన అవసరం లేదని.. తనలో తాను ఒక సంపూర్ణ వ్యక్తిగా ఎదగడమే తన ప్రస్తుత లక్ష్యమని చెప్పారు. తనను తాను ఒక -గ్రీన్ ఫ్లాగ్-గా అభివర్ణించుకున్న ఈ యంగ్ బ్యూటీ.. తన అస్తిత్వాన్ని గౌరవించే వ్యక్తి దొరికినప్పుడే పెళ్లి గురించి ఆలోచిస్తానని... ప్రస్తుతానికి కేవలం సినిమాలు, కెరీర్‌పైనే శ్రద్ధ పెట్టాలనుకుంటున్నట్లు వెల్లడించారు.

సారా అలీ ఖానే కాదు.. ప్రస్తుత బాలీవుడ్‌లో మెజారిటీ యంగ్ కథానాయికలు వివాహ వ్యవస్థ విషయంలో సరైన లేదా సానుకూల అభిప్రాయాన్ని కలిగి లేరనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్లామర్ ప్రపంచంలో నిత్యం చూసే విడాకులు, విచ్ఛిన్నమవుతున్న సెలబ్రిటీల బంధాలు చూసి నేటి తరం నటీమణులు పెళ్లి విషయంలో ఒక రకమైన విరక్తిని, అపనమ్మకాన్ని పెంచుకుంటున్నారు. సాంప్రదాయ వివాహ వ్యవస్థ ఇచ్చే భద్రత కంటే తమ సొంత కెరీర్, ఆర్థిక స్వాతంత్ర్యం, వ్యక్తిగత స్వేచ్ఛకే వారు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. పెళ్లిని జీవితంలో ఒక భాగస్వామ్యంగా కాకుండా తమ ఎదుగుదలకు అడ్డుపడే ఒక బంధనంగా భావించే ధోరణి నేటి బాలీవుడ్ హీరోయిన్లలో స్పష్టంగా కనిపిస్తోంది.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965